సూర్య
తెలుగు దినపత్రిక
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
సోమవారం | 23 | డిసెంబర్ | 2024 | పేజీలు : 18




## మేడారం అడవిలో దుప్పిదుర్మరణం..!!

జాతరకు పెరిగిన వాహనాల రద్దీ

వాహనాలు వేగంగా నడపడమే కారణమా?

వన్యప్రాణుల మనుగడ కష్టతరంగ మారెను..

దుప్పినిఢీకొట్టిన గుర్తు తెలియని వాహనం



5 లో




# పల్లె పోరుకు సన్నద్ధం

నూతన రిజర్వేషన్‌తోనే ఎన్నికల నిర్వహణ

త్వరలోనే బ్యాలెట్ పేపర్ ప్రింటింగ్‌కు చర్యలు

అన్ని వివరాలు 25 లోగా టీపోల్లో నమోదు

2576 వార్డులు, 417297 ఓటర్లు

12 మంది జిల్లా అధికారులను

నోడల్ అధికారులుగా నియమించిన కలెక్టర్

ఎన్నికలకు సిద్ధంగా ఉన్నాం

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

జనగామ అర్బన్, డిసెంబర్ 22 ,మేజర్ న్యూస్ సూర్య: పంచాయతీ పోరుకు ఎన్నికల ప్రక్రియ మొదలైంది. కొత్త రిజర్వేషన్‌లతోనే ఎన్నికల నిర్వహణకు రంగం సిద్ధం చేస్తోంది. అందులో భాగంగానే త్వరలోనే బ్యాలెట్ పేపర్ ప్రింటింగ్‌కు ప్రక్రియ పై దృష్టి సారించారు. ఇందుకు ఎన్నికల కమిషన్, పంచాయతీ రాజ్ కమిషన్ నుంచి నోటిఫికేషన్ రావడమే తరువాయి. ఈ పాటికే జిల్లాకు ఎన్నికల సామగ్రి 50శాతానికి పైగా చేరుకుంది. ప్రిసైడింగ్, రిటర్నింగ్ అధికారులకు సంబంధించిన అంశాలతో ఉన్న

మిగతా 2లో..

## మేడారానికి ముందస్తుగా తరలివస్తున్న భక్తులు

2 లో

అమ్మవార్లను దర్శించుకున్న ప్రముఖులు



## అల్లు అర్జున్ వ్యవహార శైలి చూస్తే సిగ్గేస్తుంది

ప్రాణాలు పోయినా పశ్చాత్తాపం లేకుండా మాట్లాడుతున్నాడు

ఊర్లో పెళ్లికి కుక్కల హడావుడి అన్నట్లు మాట్లాడుతున్న ప్రతిపక్షాలు

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



7 లో



## అమెరికాలో తెలుగు విద్యార్థి అనుమానాస్పద మృతి

- వంశీ తల్లిదండ్రుల రోదనలతో కంటతడి పెడుతున్న మాదన్నపేట గ్రామం

- వంశీ మృతదేహాన్ని త్వరగా గ్రామానికి తీసుకువచ్చేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి

2 లో

## ఇసుక ట్రాక్టర్లు పట్టుకుంటాం...
## రాజకీయ నేతలు చెప్తే వదిలేస్తాం

ట్రాక్టర్ ఉండి రాజకీయ నాయకుల పరిచయం ఉంటే చాలు ఇసుక దందా ఫ్రీ

అడ్డగోలుగా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్న బడా బాబులు

రాజకీయ నాయకులతో కుమ్మక్కైన రెవెన్యూ అధికారులు



2 లో

## డ్రైనేజీని పూర్చేశారా కథనానికి స్పందన

షాపు యజమానులకు నోటీసులు ఇచ్చిన బల్దియా అధికారులు



2 లో

# పల్లె పోరుకు సన్నద్ధం



## ఇసుక ట్రాక్టర్లు పట్టుకుంటాం... రాజకీయ నేతలు చెప్తే వదిలేస్తాం

### రెవెన్యూ అధికారుల అండదండలతో సొమ్ము చేసుకుంటున్న బడా బాబులు

ఇనుగుర్తి, డిసెంబర్ 22, మేజర్ న్యూస్ (సూర్య): ఇసుక వ్యాపారం చేసి డబ్బు సంపాదించాలనుకుంటున్నారా? అయితే మీకు సొంత ట్రాక్టర్ కలిగి ఉండి,మంచి పలుకుబడి పేరు మోసిన రాజకీయ నాయకులతో పరిచయం ఉంటే చాలు.మీ ఇసుక ట్రాక్టర్ ని ఏ అధికారి ఆపాడు ఒకవేళ ఆపిన రాజకీయ నాయకులతో సంబంధిత అధికారులకు ఫోన్ చేయిస్తే చాలు మీ ట్రాక్టర్ ని వెంటనే వదిలేస్తారు.ఇలాంటి సంఘటన ప్రతినిత్యం ఇనుగుర్తి మండల కేంద్రంలో జరుగుతుంది.ఇంటి నిర్మాణానికి అవసరమయ్యే ఇసుకను సమీప వాగుల నుండి ట్రాక్టర్ లలో అక్రమంగా తరలిస్తూ ప్రభుత్వానికి ఎలాంటి పన్ను చెల్లించకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు.రాత్రి పగలు తేడా లేకుండా అధికారులకు పట్టుబడతామనే భయం లేకుండా విచ్చలవిడిగా ఇసుక రవాణా చేస్తూ ఇసుక అవసరమైన వారికి 4000/- నుండి గరిష్ఠంగా 6000/- వరకు అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు.ఒకవేళ అధికారులు ఇసుక ట్రాక్టర్ ను పట్టుకున్న రాజకీయ నాయకులు ఫోన్ చేసిన మరో క్షణమే వదిలేయడంతో రెవెన్యూ అధికారులపై పలు అనుమానాలకు తావిస్తుంది.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్న వ్యక్తులపై మరియు వారికి సహాయ సహకారాలు అందిస్తున్న సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## డ్రైనేజీని పూర్చేశారా కథనానికి స్పందన

### షాపు యజమానులకు నోటీసులు ఇచ్చిన బల్దియా అధికారులు


డ్రైనేజీని పూడ్చేశారా..!

వరంగల్ ప్రతినిధి డిసెంబర్20 మేజర్ న్యూస్(సూర్య): వరంగల్ -ఖమ్మం జాతీయ రహదారి బెస్తం చెరువు, నాయుడుపంపు ఏరియా లో ఉన్న కొన్ని షాపు ల యజమానులు డ్రైనేజీ లేకుండా చేసి వ్యాపార సముదాయం ను నడుపుతున్నారని,జాతీయ రోడ్డు ను అధ్వానంగా తయారు చేసి మురుగు నీరు ను రోడ్డు పై వదలడం తో ఇబ్బందులకు గురి అవుతున్న మని స్థానికులు సూర్య పత్రిక ద్వారా ఆవేదన వ్యక్తం చేశారు.సూర్య కథనానికి స్పందించిన బల్దియా అధికారులు ఇన్స్పెక్టర్ కరుణాకర్ రెడ్డి అధ్వర్యంలో మున్సిపల్ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న షాపు ల యజమానులకు నోటుసులు జారి చేశారు.వారం రోజుల్లో నాలా పనులు మొదలు కాబోతున్నాయి. కావున నాలా ను ఆక్రమించిన సదరు షాపు యజమానులు బల్దియా అధికారులకు సహకరించాలని నోటీసులు జారీ చేయడం జరిగింది



మొదటి పేజీ తరువాయి..

ప్రింటింగ్ పేపర్లు ఉన్నాయి. అయితే ఇటీవల కలెక్టర్ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ప్రతీ విభాగానికి ఒక జిల్లా స్థాయి అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించారు .ఏది ఏమైనా పంచాయతీ సమరానికి ఎన్నికల ప్రక్రియ మొదలు కావడంతో అధికారులు చకచకా ఏర్పాట్లలో నిమగ్నమ య్యారు. అందులో భాగంగానే ఈ నెల 7 నుంచి 12 వరకు మండలాల్లో గ్రామాలలో పోలింగ్ స్టేషన్ ల ముసాయిదా తుది జాబితాను ప్రదర్శించారు. 16న కలెక్టర్ అప్రూవల్ తీసుకుని 17న మండలాల్లో ప్రదర్శించారు. 2576 పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి అభ్యంతరాలు ప్రజల నుంచి రాకపోవడంతో అధికారులు ఎన్నికలను అదే పోలింగ్ కేంద్రాలలో నిర్వహించనున్నారు. జిల్లాలో 283 జీపీలలో 2576 వార్డులు ఉన్నాయి. అందులో 4 లక్షల 17 వేల 297 ఓటర్లు ఉన్నారు. అందులో పురుషులు 206342 ఉండగా, మహిళలు 210950 ఓటర్లు, ఇతరులు (ట్రాన్స్ జెండర్స్ ) 5 ఉన్నారు. పురుషుల ఓట్ల కంటే మహిళల ఓట్లు 4608 అధికంగా ఉన్నాయి.

### టీపోల్లో అప్లోడ్......

రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఎన్నికల నిర్వహణకు ప్రత్యేకంగా నిర్ణయ అనే యాప్ను రూపొందించింది. ఆ యాప్తో టీ పోల్ పోర్టల్లో ఓటరు జాబితా వివరాలు, పోలింగ్ కేంద్రాలు వివరాలు ఈ నెల 25లోగా నమోదు చేయాలని ఆదేశించింది.

### బ్యాలెట్ పేపర్ ముద్రణకు తగిన ఏర్పాట్లు

ఎన్నిక ప్రక్రియకు కీలకమైన బ్యాలెట్ పేపర్ ప్రింటింగ్ చేయడానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే జిల్లాకు ఎన్నికల సామగ్రి 50శాతానికి పైగా చేరింది. అందులో ప్రిసైడింగ్, రిటర్నింగ్ అధికారులకు సంబంధించిన అంశాలతో ఉన్న ప్రింటింగ్ పేపర్లు వచ్చాయి. త్వరలోనే అధికారులకు ఎన్నికల నిర్వహణపై శిక్షణ ఇవ్వనున్నారు.



### ప్రత్యేక అధికారులను నియమించిన కలెక్టర్....

గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రభుత్వం ఎప్పుడైనా నిర్వహించే అవకాశాలు ఉండటంతో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి 12 విభాగాలకు 12 మంది జిల్లా స్థాయి అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సమర్థవంతంగా నిర్వహించేందకు అన్ని శాఖల అధికారులు సిద్ధంగా ఉండాలని ఇటీవల నిర్వహించిన అధికారుల సమీక్షలో ఆదేశించారు.

### ఎన్నికలకు సిద్ధంగా ఉన్నాం..... జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

ప్రభుత్వం ఎన్నికలు ఎప్పుడు నిర్వహించిన సిద్ధంగా ఉన్నాం . అందుకు గ్రామ స్థాయిలోని పోలింగ్ కేంద్రాలను ఫైనల్ చేశాం. ఎన్నికల కమిషన్ నుండి ఆదేశాలు రాగానే తదుపరి ప్రక్రియ ప్రారంభిస్తాము.



## అమెరికాలో తెలుగు విద్యార్థి అనుమానాస్పద మృతి

కమలాపూర్ డిసెంబర్ 22 మేజర్ న్యూస్ సూర్య : హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం మాదన్నపేట గ్రామానికి చెందిన బండి వంశి అమెరికాలోని మినేయిసోట లో అనుమానాస్పద మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తితే మాదన్నపేట గ్రామానికి చెందిన బండి వంశి సంవత్సరం క్రితం అమెరికాకు పై చదువుల నిమిత్తం వెళ్ళాడు. ఎంతో శ్రమ పడి తల్లిదండ్రులు శ్రమకోర్చి పైసా పైసా కూడపెట్టి వంశీని అమెరికా పంపించారు. శనివారం వంశి ఉంటున్న అపార్ట్మెంట్ లోని కార్ పార్కింగ్ లో ఉన్న ఆయన కార్ లోనే మృతి చెంది ఉన్నాడు. అక్కడి పోలీసులు మృతి దేహాన్ని తరలిస్తున్న సమయంలో పక్క అపార్ట్మెంట్ లోనే ఉంటున్న కంటాత్మకూర్ గ్రామానికి చెందిన పొన్నం అభిలాష వెంటనే తన తండ్రి అయిన పొన్నం మహేందర్ కి వీడియో కాల్ చేసి వంశీ మృతి చెందిన విషయాన్ని తెలపడంతో మహేందర్ వంశీ కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో ఒక్కసారిగా ఆ కుటుంబ సభ్యులు కుప్పకూలిపోయారు. వంశీ అనుమానాస్పద మృతి తో మాదన్నపేట గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. వంశీ తల్లిదండ్రుల రోదనలతో ఆ గ్రామమంతా కంటతడి పెడుతుంది. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం,కేంద్ర ప్రభుత్వం స్పందించి వంశి మృతదేహాన్ని స్వస్థలాలకు చేర్చాలని కుటుంబ సభ్యులు,గ్రామస్తులు కోరుతున్నారు.

### వంశీ కుటుంబ సభ్యులను పరామర్శించిన ప్రణవ్ బాబు

పై చదువుల కోసం అమెరికాకు వెళ్లిన మాదన్నపేట గ్రామానికి చెందిన బండి వంశీ అనుమానాస్పద మృతి చెందడం పట్ల హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు సంతాపం తెలియజేశారు. మాదన్నపేట గ్రామానికి వెళ్లి వంశీ కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రభుత్వపరంగా తొందరగా మృతదేహం రప్పించేందుకు తన వంతు ప్రయత్నం చేస్తానని కుటుంబానికి భరోసా కల్పించారు.

## మేడారానికి ముందస్తుగా తరలివస్తున్న భక్తులు

### అమ్మవార్లను దర్శించుకున్న ప్రముఖులు



తాడ్వాయి డిసెంబర్ 22మేజర్ న్యూస్ సూర్య: సమ్మక్క సారలమ్మలను ఆదివారం సెలవు దినం కావడంతో ఉద్యోగస్తులు,విద్యార్థులు అధిక సంఖ్యలో తరలివచ్చి పుణ్య స్నానాలు ఆచరించి అనంతరం సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్నారు.తెలుగు రాష్ట్రాల నుంచే కాక ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మేడారం పరిసరాలలో కుటుంబ సమేతంగా అమ్మవారికి మేకపోతులను సమర్పించి ఉల్లాసంగా గడిపారు.ఆదివారం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ దోత్రే వెంకటేష్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్,మెదక్ జిల్లా సీనియర్ సివిల్ జడ్జి జితేందర్ అమ్మవార్లను దర్శించుకున్నారు. ముందుగా వారికి పూజారులు దేవాదాయశాఖ అధికారులు గిరిజన సాంప్రదాయం ప్రకారం డోలు,సన్నాయి, వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం సమ్మక్క సారలమ్మలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు .పసుపు, కుంకుమ చీరే , సారే,పూలు పండ్లు సమర్పించి మొక్కులు చెల్లించారు. అనంతరం పూజారులు, దేవాదాయశాఖ అధికారులు శేషా వస్త్రాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పూజార్ల సంఘం అధ్యక్షులు జగ్గారావు,తదితరులు పాల్గొన్నారు.





## గిరిజన గ్రామాల్లో సోలార్ వెలుగులు

**జిల్లాలోని కొండపర్తి, చీకుపల్లి గ్రామాలను సందర్శించిన రెడ్ కో వైస్ చైర్మన్**

**24 గంటల పాటు విద్యుత్ వెలుగులు అందించడమే లక్ష్యం**

ములుగు, సూర్యప్రతినిధి డిసెంబర్ 22 (మేజర్ న్యూస్) : జిల్లాలోని ఎంపిక చేసుకున్న గిరిజన గ్రామాల్లో సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేసి 24 గంటల పాటు విద్యుత్ వెలుగులు అందించాలని లక్ష్యంతో తెలంగాణ రెడ్కో ప్రయత్నిస్తుంది. ఇందులో భాగంగా ఆదివారం తెలంగాణ రెడ్ కో వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ అయిన అనిలా రెడ్డి తన బృందంతో ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలంలో గల కొండపర్తి గ్రామాన్ని వాజేడు మండలంలోని చీకుపల్లి గ్రామాల్లో సందర్శించారు. ఈ రెండు గ్రామాల్లో సోలార్ విద్యుత్ ప్లాంట్లు నిర్మించేందుకు అనువైన స్థలాలను పరిశీలించడం జరిగింది. గ్రామస్తులతో సైతం ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. అయితే విద్యుత్ ప్లాంట్ల నిర్మాణం ఏర్పాటు జరిగితే ఈ రెండు గ్రామాల్లో నిరంతర విద్యుత్ వెలుగులు ప్రసరించనున్నాయి. జిల్లాలోని గిరిజన గ్రామాలను ఎంపిక చేయడం పట్ల స్థానిక గిరిజన ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ములుగు డివిజన్ ఇంజనీర్ సదానందం, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్లు ఆకిటి స్వామి రెడ్డి, వేణుగోపాల్, నూగురు వెంకటాపురం, వాజేడు అసిస్టెంట్ ఇంజనీర్లు ఎండి హర్షద్ అహ్మద్, రెడ్కో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

**అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే జిఎస్ఆర్**

రేగొండ,డిసెంబర్ 22,మేజర్ న్యూస్ (సూర్య):మండల కేంద్రంలో భూపాలపల్లి ఎంఎల్ఏ జిఎస్ఆర్ లబ్దిదారులకు సీఎం సహాయానిధి చెక్కులను అందజేశారు. ఆదివారం మండల కేంద్రంలోని రైతువేదిక లో రేగొండ, కొత్తపల్లిగోరి మండలాలకు చెందిన 40 మంది లబ్దిదారులకు సిఎం సహాయనిధి నుండి మంజూరైన 11 లక్షల విలువైన చెక్కులను ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు ముఖ్య అతిథిగా హాజరై పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు. పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు. మానవతా దృక్పథంతో అభివృద్ధి ప్రధాత సీఎం రేవంత్





రెడ్డి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ ఆర్థిక సహాయాన్ని మంజూరు చేస్తున్నారు. ఖరీదైన వైద్య చికిత్స చేసుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఎన్నో నిరుపేద కుటుంబాలకు సీఎం సహాయ నిధి ఆసరాగా నిలుస్తుందని, బాధితులు అవసరమైన సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఉమ్మడి మండల అధ్యక్షుడు ఇప్పకాయల నరసయ్య, జిల్లా నాయకులు పున్నం రవి,పట్టెం శంకర్,ఏనుగు రవీందర్ రెడ్డి,సామ్రాట్, సాభిర్ అలీ,మైస బిక్షపతి,మేకల బిక్షపతి,కోలేపాక సాంబయ్య,కిరణ్,నాగపురి శ్రీధర్ గౌడ్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోయిల క్రాంతి, యువజన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జాతి కోసం ఐఏఎస్ ఉద్యోగం వదిలేసిన వ్యక్తి పివిఆర్

**మాల మహానాడు ములుగు జిల్లా అధ్యక్షులు సుకుమార్**

మంగపేట, డిసింబర్ 22, సూర్య(మేజర్ న్యూస్):జాతి కోసం ఐఏఎస్ ఉద్యోగం సైతం వదిలేసిన వ్యక్తి పివిఆర్ అని తెలంగాణ మాల మహానాడు ములుగు జిల్లా అధ్యక్షులు రాజమల్ల సుకుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని అక్కినేపల్లి మల్లారం గ్రామంలో మాల మహానాడు వ్యవస్థాపకులు పీవీ రావు 19వ వర్ధంతి వేడుక ఘనంగా నిర్వహించగా తెలంగాణ మాల మహానాడు ములుగు జిల్లా అధ్యక్షుడు రాజమల్ల సుకుమార్ హాజరై మాట్లాడుతూ అప్పటి సీఎం నేటి ఏపి సీఎం చంద్రబాబు గుండెల్లో వణుకు పుట్టించిన మగధీరుడు పివి రావు అని అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల రథసారథి, తను బ్రతికి ఉన్నంతకాలం, దళితుల మీద దాడి చేస్తే ప్రతీకార దాడి చేసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే దోపిడి కులాల గుండెల్లో నిదురించిన మాల సింహం అని కొనియాడారు. పీవీ రావు ఎల్లప్పుడూ మాల జాతి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ మాల మహానాడు నాయకులు కొంబతిని వాసు, గుండ్ల ప్రదీప్




కుమార్, గండి ధర్మ రాజు, బిలపాటి ప్రవీణ్ కుమార్, రావుల శిరీష్, బిలపాటి రాజు తదితరులు పాల్గొన్నారు.

# కోట గుళ్ళ లో నేరేడుచర్ల ఎస్ఐ దంపతుల పూజలు

**గోశాల గోమాతలకు దాన బస్తాల వితరణ**

గణపురం డిసెంబర్ 22 మేజర్ న్యూస్ సూర్య:కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో ఆదివారం సూర్యాపేట జిల్లా





నేరేడుచర్ల ఎస్ఐ అజ్మీర రవీందర్, పార్వతీ దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం కుటుంబ సమేతంగా గణపేశ్వరునికి రవీందర్ పార్వతి దంపతులు పూజలు నిర్వహిస్తారు అందులో భాగంగా ఆదివారం ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా



కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం గోశాల గోమాతలకు దాన బస్తాలను అందజేసారు. గోశాలకు దాన బస్తాలను అందజేసిన రవీందర్, పార్వతి దంపతులను కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

# క్షేత్రస్థాయిలో షెడ్యూల్ ప్రకారం ఎన్నికల విధులు నిర్వహించాలి

### -పెండింగ్లో ఉన్న ఫామ్ 6,7,8, లను పరిష్కరించాలి

### -ఎలెక్టోరల్ రోల్ అబ్జర్వర్ బాలమాయాదేవి

### -బాలికల వసతి గృహాన్ని తనిఖీ

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 22,మేజర్ న్యూస్ (సూర్య) : ఎలక్షన్ కమిషన్ సూచనల మేరకు క్షేత్రస్థాయిలో షెడ్యూల్ ప్రకారం ఎన్నికల విధులు నిర్వహించాలని ఎలెక్టోరల్ రోల్ అబ్జర్వర్ బాల మాయాదేవి అన్నారు. ఆదివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ అండ్ డిస్టిక్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ తో కలిసి ఎలెక్టోరల్ రోల్ అబ్జర్వర్ బాలమాయాదేవి స్పెషల్ సమ్మరీ రివిజన్ 20 -25, పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న ఫామ్ 6,7,8, లను వెంటనే పరిష్కరించాలని,దివ్యాంగ ఓటర్లను, గుర్తించాలని, షెడ్యూల్ ప్రకారం అన్ని రాజకీయ పార్టీలతో సమా వేశాలు నిర్వహించాలని, వారి యొక్క సలహాలు, సూచనలు ఎన్నికల కమిషన్ కు పంపాలన్నారు. నాణ్యమైన ఓటరు ఏపిక్ కార్డులను ప్రింట్ చేసి పంపిణీ





చేయాలన్నారు.ఓటర్ అవగాహన పై స్వీప్ ఆక్టివిటీస్, స్టార్ క్యాంపైనర్స్ ద్వారా డిగ్రీ కాలేజెస్, ఇంజనీరింగ్, ఫార్మసీ, మెడికల్ కాలేజ్ అన్ని విద్యా సంస్థలలో కార్యక్రమాలు నిర్వహించి ఓటరు నమోదు ఓటు హక్కు పై అవగాహన చైతన్య కార్యక్రమాలు నిర్వహించాల న్నారు.అన్ని పోలింగ్ కేంద్రాలలో దివ్యాంగుల కోసం ర్యాంప్స్ ఏర్పాటు చేయాలని, త్రాగునీరు,మరుగుదొడ్ల, విద్యుత్ సరఫరా సౌకర్యం, అన్ని మౌలిక వసతులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో స్పెషల్ సమ్మరీ రివిజన్ కు సంబంధించి షెడ్యూలు ప్రకారం పక్కాగా క్షేత్రస్థాయిలో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఎలెక్టోరల్ రోల్ అబ్జర్వర్ కు వివరించారు.అనంతరం పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియం వద్ద వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన



డైట్ మెనూ ప్రకారం రుచికరమైన భోజనాన్ని పిల్లలకు అందించాలని సూచించారు, వసతి గృహంలోని డైనింగ్ హాల్, కిచెన్ షెడ్, స్టడీ రూమ్, పరిసర ప్రాంతాలను పరిశీలించారు.పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణం లో విద్య బోధనలు అందించాలని 100% ఫలితాలు వచ్చే విధంగా కృషి చేయాలని సూచించారు.వసతి గృహంలో సానిటేషన్ పక్కగా నిర్వహించాలని, విద్యుత్ అంతరాయం లేకుండా సరిచూసుకోవాలని, పిల్లల యొక్క మానసిక, విద్య, వైద్య స్థితిగతులను ప్రతినిత్యం గమనిస్తూ ఉండాలన్నారు.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.వీర బ్రహ్మాచారి, తొర్రూరు, మహబూబాబాద్ ఆర్డిఓలు గణేష్, కృష్ణవేణి, స్వీప్ నోడల్ అధికారి మధుసూదన రాజు, బీసీ వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, సంబంధిత అధికారులు తహసీల్దారులు ఎలక్షన్ సూపర్డెంట్ పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## నిర్దేశిత గడువులోగా సర్వే పూర్తి చేయాలి

### హనుమకొండ జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డా సత్యశారదా దేవి

హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 22,మేజర్ న్యూస్ సూర్య: ఇందిరమ్మ ఇండ్లు సర్వే చేస్తున్న సర్వేలందరూ సర్వేలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని హనుమకొండ ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి ఆదేశించారు . ఆదివారం హనుమకొండ జిల్లా గ్రేటర్ వరంగల్ పరిధిలోని 61 డివిజన్లో వడ్డేపల్లి కాలనీలోని సర్వే కార్యక్రమాన్ని పరిశీలించారు. జిల్లా పరిధిలోని గ్రేటర్ వరంగల్ లో 64 వేల ఇండ్ల అప్లికేషన్లు సర్వే చేయాల్సి ఉండగా ఇప్పటివరకు 161 సర్వేయర్లను సర్వే కోసం నియమించినట్లు తెలిపారు. డివిజన్ వారీగా ప్రతి 500 మంది అప్లికేషన్లకు ఒక సర్వే చొప్పున నియమించి 31 డిసెంబర్ లోగా సర్వే పూర్తి చేయాలని నిర్దేశించినట్లు పేర్కొన్నారు. కానీ ఇప్పటివరకు కేవలం 4000 మాత్రమే సర్వే కంప్లీట్ అయ్యాయి. త్వరితగతిగా సర్వేను పూర్తి చేయాలని సర్వేయర్లను కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా సర్వేలో లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని దరఖాస్తుదారులు ఎవరైనా మా పేర్లు లేవని అడిగితే మళ్లీ దరఖాస్తు తీసుకొని పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ రవీందర్, జిడబ్ల్యుఎంసీ వార్డు ఆఫీసర్ హరినాథ్, హౌసింగ్ డిఈ సిద్ధార్థ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాలలో ఏరులై పారుతున్న గుడుంబా

**కొరవడిన అధికారుల పర్యవేక్షణ... నామమాత్రంగా తనిఖీలు**

**వ్యాపారస్తులకు అధికారులకు సత్సంబంధాలు**

**ప్రేక్షక పాత్ర పోషిస్తున్న ఆబ్కారి శాఖ**

**వారి అండదండలతోనే గుడుంబా వ్యాపారం**

**ఏ గ్రామంలో చూసిన ఏరులై పారుతున్న నాటు సారా**

**చెరవానీ ద్వారా ముందే సమాచారం**

**కిరాణం షాపులో వ్యాపారస్తులకు సంబంధాలు**

**పట్టుబడిన వారికి నామ మాత్రం శిక్షలు**

**చెల్లరేగిపోతున్న వ్యాపారస్తులు**

**కట్టడి చేయాలన్న మండల ప్రజలు మహిళలు**

తరిగొప్పుల డిసెంబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య): నల్లబెల్లం అక్రమ రవాణా జోరుగా సాగుతోంది. సారాకు బానిసై ప్రజలు అటు జేబులను, ఇటు ఆరోగ్యాన్ని గుల్ల చేసుకుంటున్నారు. అధికారుల అందదండలతో సారా తయారీ మళ్లీ ఊపందుకున్నట్లు బహిరంగంగా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అసలు వీళ్ళకి బెల్లం ఎక్కడి నుంచి వస్తుంది కిరాణా షాపులకు వీళ్లకు మంచి సంబ ం ధాలు దాంతోనే రహస్యంగా వాటికి కావలసిన మూడి సరుకులను అందిస్తున్నట్టు సమాచారం గతంలో టీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే సారాను సంపూర్ణంగా నిర్మూలించేందుకు చర్యలు చేపట్టింది. అది కూడా నామమాత్రంగానే కొనసాగింది దీనిపై ఆధారపడిన కొన్ని ప్రాంతాలలో వారికి ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించింది. కొన్ని ప్రాంతాల్లో ఉపాధి కల్పించకపో వడంతో నల్లబెల్లం దొరక్కపోవడంతో చక్కెర వినియోగిస్తున్నట్లు . సమాచారం మరికొన్ని గ్రామాలలో మొలాసిస్తో నాటు సారా కాస్తున్నారు. కల్తీ సారాతో కొందరు ఆస్పత్రుల పాలవుతుంటే ఇంకొందరు ప్రాణాలు కోల్పోతున్నారు. ఎక్సైజ్శాఖ అధికారులు నామమాత్రంగా గుడంబ తయారీదారుల పై దాడులు జరుపుతున్న గ్రామాలలో గుడుంబా(కాయడం)తీయడం ఆపడం లేదు. తక్కువ ధరకు గుడుంబా దొరుకుతుండడంతో విచ్చలవిడిగా దాన్నే సేవిస్తూప్రజల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నా గుడుంబా స్థావరాలపై నిఘా కొరవడటంతో గ్రామీణ ప్రాంతాలతో పాటు పొలాలు, చేన్లు, ఇండ్ల మధ్యనే క సారాయిని కాస్తున్నారు. గుడుంబా తయారు చేసినా, రవాణా చేసినా, అమ్మకాలు చేపట్టినా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని సంబంధిత శాఖ అధికారులు జారీ చేసిన హెచ్చరికలను గుడుంబా తయారీదారులు, అమ్మకందారులు ఏ మాత్రం పట్టించుకోకుండా వారి మాటలను పెడచెవిన పెడుతున్నారు. దానికి తోడు అత్యాశతో తక్కువ



సమయంలో ఎక్కువ డబ్బులు వస్తుందడంతో గుడుంబా తయారీలో స్పిరిట్, ద్రావణం, జీడిగింజల మిశ్రమం, యూరియా, నల్లచెక్క లాంటి ప్రమాదకర ఘాటు పదార్థాలను కలపడంతో ప్రజల ఆరోగ్యం చెడిపోవడమే కాకుండా ప్రాణ ప్రాయ స్థితిలోకి నెట్టి వేస్తున్నాయి. గుడుంబా తో ప్రజల ప్రాణాలు గాల్లో కలిస పోతున్నాయి. చిన్న వయస్సులోనే నాటుసారాకు బానిసై చావుకు దగ్గరవుతు న్నారు, దీంతో చాలామంది మహిళలు చిన్న వయసులోవితంతువు లుగా మారిన తీరు కలిచివేస్తోంది. సారాకు డిమాండ్తో ఉండడంతో ప్రస్తుతం గుడుంబా చేసే వ్యక్తుల వ్యాపారము మూడు పువ్వులు, ఆరుకాయలగా వర్ధిల్లుతోంది అధికారులు అండదండతో గుడుంబా కాచేవారు అమ్మవారు లాభాలు ఆర్జిస్తున్నారు. ఇదంతా అధికారులు కలిసి నట్టు మండల ప్రజలు వాపోతున్నారు ఆప్కారి శాఖ అధికారులు బయలుదేరగానే చరవానుల ద్వారా సంబంధిత గ్రామాల వ్యక్తులకు సమాచారాన్ని అందిస్తున్నట్లు బహిరంగంగా విమర్శలు వస్తున్నాయి ఇదే కాక ఆప్కారి శాఖ అధికారరి వాహనం డ్రైవరు గ్రామాలలో ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నట్లు సమాచారం మండలంలోని ఏ గ్రామాలకు వెళ్తున్నారో ముందుగా సమాచారం ఇస్తే దానికి ఇవాళ ప్రతిఫలంగా ఎంతోకొంత తాంబూలాలను అందిస్తున్నారు అధికారులు గ్రామాల్లో సోదాలు నిర్వహించేటప్పటికీ వాళ్ళు గుట్టు చప్పుడు కాకుండా అక్కడ ఉన్న సామాగ్రి మొత్తం వేరే ప్రాంతానికి తరలిస్తున్నారు దీంతో అక్కడికి వచ్చిన అధికారులు తనిఖీలు చేస్తూ వెళ్తున్నారు వెళ్లిన ప్రాంతంలో ఏమీ దొరకకపోవడం పట్ల ఆంతర్యం ఏమిటి ఇద్దరి మధ్య సత్సంబంధాలు ఉన్నాయని బహిరంగంగా అనుకుంటున్నారు అధికారుల నిర్లక్ష్యం మూలంగా ఏ గ్రామంలో చూసినా గుడుంబా ఏరులై పారుతుంది. అధికారులు మాత్రం తూతూ మంత్రంగా గుడుంబా స్థావరాలు పై దాడులు నిర్వహించి చట్టపరమైన చర్యలు తీసుకోకుండానే, కేసులు పెట్టకుండానే వదిలేస్తున్నారని వారు మండిపడ్డారు. సంబంధిత శాఖ ఉన్నత అధికారులు ఇప్పటికైనా మండలంలో ఏరులైపాడుతున్న గుడుంబాను అరికట్టాలని కోరుకుంటున్నారు. గ్రామాల్లో బెల్ట్ షాపుల కంటే గుడుంబాకీ గిరాకీ ఎక్కువగా పెరిగిందని ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గుడుంబా ను త్వరగా అరికట్టల నీ మహిళలతోపాటు గ్రామస్తులు కోరుకుంటున్నారు.

# కస్తూరిబా బాలికల గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ

## నూతన మెనూ ప్రకారం భోజనం అందించాలి
## జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ సత్య శారదా దేవి

హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 22, మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ జులైవాడలోని కస్తూరిబా బాలికల గురుకుల పాఠశాల ను జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ డాక్టర్ సత్యశారద దేవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆదివారం జిల్లా కలెక్టర్ జులైవాడలోని కస్తూరిబా బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినీలను



మౌలిక సదుపాయాలు సక్రమంగా అందజేయడం జరుగుతుందా లేదా అనే విషయం విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా నూతన మెనూ ప్రకారంగా భోజన సదుపాయాలు అందజేయడం జరుగుతున్నదా అని



విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అందుబాటులో ఉన్న వార్డెన్, ఫిజికల్ టీచర్ ఏఎన్ఎం లను విద్యార్థులకు అందజేయుచున్న ఇతర సౌకర్యాలు గురించి వాకప్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మెనూ ప్రకారంగా




విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందేలా చూడాలని ఆదేశించారు. విద్యార్థులకు చదవడంలో పలు మెలకువలు తెలుపుతూ పదవ తరగతి విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి జిల్లాలో ఆదర్శ పాఠశాలగా ఎదగాలని అభిలాషించారు. అదేవిధంగా మూడో తరగతి విద్యార్థులతో కలిసి కాసేపు ముచ్చటించి తెలుగు పద్యాలను చదివించారు. ఈ కార్యక్రమంలో డిటిడిఓ ప్రేమ కళ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మేడారం అడవిలో దుప్పిదుర్మరణం..!



తాడ్వాయి డిసెంబర్ 22మేజర్ న్యూస్ సూర్య: తాడ్వాయి,మేడారం దట్టమైన అడవిలో వాహనం డికొని దుప్పిదుర్మరణం చెందిన సంఘటన ఆదివారం మద్యాహ్నం చోటుచేసుకుంది. ప్రయణికులు తెలిపిన వివరాల ప్రకారం తాడ్వాయి నుంచి మేడారం మద్య అడవిలొ రకరకాలవన్యప్రాణులు తిరుగుతుంటాయి. సారలమ్మగుడి సమీపంలో బారీకేడ్లు పెట్టి తాత్కాలిక చెక్ పోస్టు ఏర్పాటు చేశారు. ఇప్పుడు దాన్ని తొలగించి ఐదు కిలోమీటర్ల దూరంలో ఏర్పాటు చేశారు.అడవి జంతువులకు రక్షణ కరువైంది. రెండు,మూడుదపాలుగ వేటగాల్ల బారి నుంచి జింకపిల్లను, దుప్పినిప్రాణాపాయంలొ ఉండగ కాపాడారు. ఈసంఘటన ఏడాదికిందటే జరిగింది. తాజాగ రోడ్డు దాటుతున్నదుప్పికి జాతరకొచ్చిన వాహనం డికొట్టడంతొ అక్కడికక్కడే దుర్మరణం చెందింది. ఈవిషయం తెలవగానే అటవీశాఖ అధికారులు,బేస్ క్యాంపు సిబ్బంది సంఘటన వద్దకు చేరుకున్నారు.దుప్పి మృతి చెందిన విషయాన్ని పై అధికారులకు తెలిపారు.అడవిలొ ఖననం చేశారు.చేక్ పోస్టు ఉన్నట్లయితె ఎప్పటికి కాపలాఉండేది.ఇప్పటికైన పై అధికారులు జాగ్రత్తలుతీసుకోవాలని కోరుతున్నారు.

### మూడుసార్లు దుప్పి ప్రమాదాలు జరిగాయి

తాడ్వాయి సమీప అడవిలో వరుసగ జరుగుతున్నప్పటికి వన్యప్రాణిలపై అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోకపోవడం నిర్లక్షపునీడలొ ఉన్నట్లు ఆరోపనలు వస్తున్నాయి.రెండు దపాలుగ వేటగాళ్ల దుప్పులను బాణాలతొ వేటాడితె తప్పించుకున్నాయి. ఇప్పుడేమో వాహనండికొని దుర్మరణం చెందింది. ఇప్పటికైనా వన్యప్రాణులను రక్షించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# నేటి ఉరుకుల పరుగుల జీవితానికి యోగ తప్పనిసరి

## ఎస్‌జిఎఫ్ సెక్రెటరీ ఎం సత్యనారాయణ
## ఘనంగా 68వ రాష్ట్రస్థాయి యోగా పోటీలు





నెల్లికుదురు డిసెంబర్ 22మేజర్ న్యూస్ (సూర్య): నేటి ఉరుకుల పరుగుల జీవితంలోయోగ తప్పనిసరిగా అలవాటు చేసుకోవాలని స్కూల్ గేమ్ ఫెడరేషన్ సెక్రటరీ సత్యనారాయణ అన్నారు.ఆదివారం మండల కేంద్రంలోనిజడ్పీఎస్ఎస్ పాఠశాలలోస్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 68వ జి ఎఫ్ ఐ రాష్ట్రస్థాయియోగ పోటీలను నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ రాష్ట్ర స్థాయి పోటీలలో 19 సంవత్సరాల బాలబాలికలు పాల్గొన్నారనిఅన్నారు.ఈ పోటీలలోపది జిల్లాల నుంచి సుమారు 140 మందిపాల్గొన్నారని,గెలుపొందిన విద్యార్థులకు దశలవారీగా బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ జి ఎ జ్జిల్లా అసిస్టెంట్ కన్వీనర్ ఐలయ్య,రాష్ట్ర పరిశీలకులు తోట సతీష్,ఉమ్మడి జూనియర్ బాల బాలికలయోగ అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్ కమలాకర్,సంపూర్ణ చారి,శంకర్,సునీత,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉదయం దినపత్రిక పాత్రికేయ మిత్ర మండలి ఏర్పాటు

కాజీపేట, డిసెంబర్ 22 ,మేజర్ న్యూస్ సూర్య: దశాబ్ద కాలం పాటు తెలుగు పత్రికా రంగంలో వినూత్న ప్రక్రియలకు శ్రీకారం చుట్టిన ఉదయం దినపత్రికలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో పాత్రికేయులుగా పనిచేసిన వారంతా ఆదివారం కాజీపేట జూబ్లీ మార్కెట్లోని ప్రభుత్వ ఐటిఐ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ద్వితీయ సమావేశంలో పాల్గొని ఉదయం పాత్రికేయ మిత్రమండలిని మరియు పరస్పర ఆర్థిక సహకార పొదుపు సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ మండలికి అధ్యక్షులుగా సీనియర్ జర్నలిస్ట్, జర్నలిస్టుల సంఘం జాతీయ నేత దాసరి కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా అగ్రగామి దినపత్రిక సంపాదకులు కన్నా పరుశురాములు, కోశాధికారిగా అచ్యుత రఘునాథ్, ఉపాధ్యక్షులుగా కూన మహేందర్, ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్, సహాయ కార్యదర్శులుగా పెండెం వేణుమాధవరావు, మోహన్ రెడ్డి, సభ్యులుగా రామ్మూర్తి, శర్మ, మూర్తి లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఉదయం దినపత్రికలో పనిచేసినప్పుడు ఎదురైన అనుభవాలతో కూడిన ఒక స్మరణిక తీయాలని సమావేశం తీర్మానించింది. ఈ స్మరణికకు చైర్మన్ గా రాధాకృష్ణ, సంపాదకులుగా ఆర్. లక్ష్మణ్ సుధాకర్, సభ్యులుగా తక్కల్లపల్లి రవీందర్, సూర్య ప్రకాష్, రాజమౌళిలను నియమించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో వివిధ ప్రాంతాలలో ఉదయం దినపత్రికకు విలేఖరులుగా పనిచేసిన 35 మంది పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు.



## సొంత ఖర్చులతో సిసి పోయించిన

# కౌన్సిలర్ పూర్ణ చారి



### కౌన్సిలర్ పూర్ణ చారి కి కృతజ్ఞతలు తెలిపిన వార్డు ప్రజలు

పరకాల, డిసెంబర్ 22 , మేజర్ న్యూస్ సూర్య: సీసీ లేక ఇబ్బంది పడుతున్న కాలనీవాసుల బాధలు చూసి చెలించిన కౌన్సిలర్ పూర్ణ చారి తన సొంత ఖర్చులతో ఆదివారం కాలనీలో సిసి పోయించారు. పరకాల మున్సిపాలిటీలోని తొమ్మిదవ వార్డు పరిధిలో హుజురాబాద్ మెయిన్ రోడ్డు లో గల మురారి గల్లీలో గత పది సంవత్సరాల నుండి ప్రజలకు, కాలనీవాసుల రాకపోకలకు సీసీ రోడ్డు లేక తీవ్ర ఇబ్బందులకు గురయ్యేవారు. ఆ గల్లీలో సుమారు 20 కుటుంబాలకు మున్సిపల్ చెత్త బండి, గ్యాస్ బండి గానీ ఇతరత్రా ఎటువంటి వాహనాలు కూడా పోయే పరిస్థితి లేకపోవడంతో గమనించిన స్థానిక తొమ్మిదో వార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి తన సొంత ఖర్చులతో ఆదివారం రోజు సీసీ రోడ్డు వేయించారు. మురారి కాలనీ ప్రజలు మాట్లాడుతూ తొమ్మిదవ వార్డ్ కౌన్సిలర్ పూర్ణ చారి తమ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ తమ వెంట ఉండి తమ రాకపోకలకు ఇబ్బందిని గమనించి సీసీ రోడ్డు పోయించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాలనీ వాసులు సామల రమేష్, మంతెన రవీందర్, కొలిపాక సుధాకర్ ,శ్రీను, బాసని భారతమ్మ తో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు.









# గణిత శాస్త్ర పితామహుడు కి ఘనంగా జన్మదిన వేడుకలు



నర్సంపేట, డిసెంబరు 22,మేజర్ న్యూస్ (సూర్య): నర్సపేట పట్టణంలోని కేఎస్ఆర్ కాన్సెప్ట్ స్కూల్ లో గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజు సందర్భంగా నేషనల్ మ్యాథమెటిక్స్ డే కార్యక్రమాలు ఘనంగా నిర్వహించామని పాఠశాల చైర్మన్ నరహరి రాజేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నర్సంపేట ఐఎంఏ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ జయుడు, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ ఆఫ్ ఇండియా ఆనంద్ లకు విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం డాక్టర్ జయుడు, స్కూల్ చైర్మెన్ రాజేందర్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ రాకేష్ లు జ్యోతి ప్రజ్వాలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్దులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా మ్యాథమెటిక్స్ ఎక్స్పో లో వివిధ రకాల గణితశాస్త్ర సూత్రాలు, పరిశోధనలు తయారుచేసి వాటి పని తీరును అతిథిలకు , విద్యార్థి తల్లిదండ్రులకు వివరించారు.వీటితోపాటు డివిజన్ శ్రీనివాస రామానుజన్ మ్యాథమెటిక్స్ టాలెంట్ టెస్టును నిర్వహించి బహుమతులు ఇచ్చారు.మ్యాథమెటిక్స్ మోడల్స్ ప్రదర్శనలు అతిథులను, తల్లిదండ్రులను, విద్యార్థులను ఆకర్షించాయి. ఈ సందర్భంగా డాక్టర్ జయుడు మాట్లాడుతూ మ్యాథమెటిక్స్ ఎక్స్పో ను ప్రదర్శించిన గణిత మోడల్స్ ను తయారుచేసిన విద్యార్థులను అభినందించారు. విద్యార్థులకు రామానుజన్ గణిత శాస్త్రానికి చేసిన సేవలను వివరించి వారిని కొనియాడారు. అనంతరం కరస్పాండెంట్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ రామానుజం అతి చిన్న వయసులో గణిత శాస్త్ర మేధావిగా ఎలా పిలవబడుతునడో దానికి తను చేసిన కృషిని గురించి పిల్లలకు వివరించారు.



విద్యార్థులు శ్రీనివాస రామానుజన్ ఆదర్శంగా తీసుకొని వారి స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం శ్రీధర్, స్వామి, కుమార్, మాణిక్యరావు, రాజేందర్, రాజు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అల్లు అర్జున్ వ్యవహార శైలి చూస్తే సిగ్గేస్తుంది

**బీఆర్ఎస్ నాయకులను భగవంతుడు కూడా కాపాడలేరు**

**కాంగ్రెస్ పార్టీలో ఉండి బీఆర్ఎస్ ని విమర్శించిన పొన్నాల**

**బీఆర్ఎస్ పార్టీలో చేరి కాంగ్రెస్ పార్టీని విమర్శించడం సిగ్గు చేటు**

**వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**



సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, డిసెంబర్ 22: అల్లు అర్జున్ వ్యవహార శైలి చూస్తే సిగ్గేస్తుందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ అల్లు అర్జున్ ప్రాణాలు పోయినా పశ్చాత్తాపం లేకుండా మాట్లాడుతున్నాడని పేర్కొన్నారు. పుష్ప సినిమా లో చనిపోయిన బాధిత కుటుంబానికి ఇంత వరకు పరామర్శించక పోవడం, సినిమా చూడటానికి వెళ్లిన కుటుంబంలో మహిళా చనిపోతే ఇప్పటి వరకు హిరో కాని నిర్మాత కాని వారిని ఇంత వరకు పరామర్శించక పోవడం దుర్మార్గమన్నారు. కనీసం హాస్పిటల్‌లో ఉన్న బాలున్ని దగ్గరికి కూడా వెళ్లలేదని కనీసం నష్టపరిహారం కూడా చెల్లించలేదని తెలిపారు. మానవత్మం లేని ఇలాంటి వాళ్లను అరెస్ట్ చేస్తే నీచంగా ప్రభుత్వాన్ని బద్నాం చేస్తున్నారని పేర్కొన్నారు. ఒక్క పూట జైలుకు వెళ్లి వచ్చిన హిరో ఇంటికి సినీ ప్రముఖులంతా క్యూ కడుతున్నారని, క్యూ కట్టిన సిని ప్రముఖుల్లో ఒక్కరైన ఆ కుటుంబాన్ని పరామర్శించలేదని తెలిపారు. ఊర్లో పెళ్లికి కుక్కల హడావుడి అన్నట్లు ప్రతి పక్షాలు మాట్లాడుతున్నా యని ఎద్దేవ చేశారు. బిజేపి అడ్డగోలుగా జీఎస్టీ పెంచుతుందని దాని పైన కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడక పోవడం సిగ్గు చేటు అన్నారు. గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వంలో చేపట్టిన పథకాలు క్షేత్ర స్థాయిలో వెళ్లలేదని , కేవలం డబ్బు సంపాదించుకోవడానికి ఫామ్ హౌస్ లో ఏర్పాటు చేసుకోవడానికి పది సంవత్సరాల కాలం సరిపోయిందన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రతి పథకం ప్రతి పేద వాడికి అందుతుందని , బీఆర్ఎస్ నాయకులను భగవంతుడు కూడా కాపాడలేరని తెలిపారు. బీఆర్ఎస్ నాయకుల అబద్దాలు ప్రజలు నమ్మరని చరిత్ర హినులుగా మిగిలి పోతారని చెప్పారు. మాజీ పిసిసి అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య మీద మాకు అపారమైన గౌరవం ఉందని కానీ ఆయన కాపాడుకోవడం లేదన్నారు. దొంగల ముఠాలో చేరి పొన్నాల ప్రెస్ మీట్ లో మాట్లాడుతుంటే ఎంతో బాధను వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు బీఆర్ఎస్ పార్టీని విమర్శించిన పెద్ద మనిషి ఈ రోజు అదే పార్టిలో చేరి కాంగ్రెస్ పార్టి ని విమర్శిస్తారా అని ప్రశ్నించారు. అనంతరం వరంగల్ జిల్లా అధ్య క్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ మి గులు బడ్జెట్ గా ఉన్న రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ చేస్తానని అప్పుల కుప్పగా మార్చారని అన్నారు. అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తామని అసలు సినిమా అప్పుడు చూపిస్తామన్నారు. సమావేశంలో పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, బొద్దరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మిర్జా అజీజ్జుల్లా బేగ్, కూర వెంకట్, డాక్టర్ పులి అనిల్, బొమ్మతి విక్రం, పుష్పాల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో గడ్డం వెంకటస్వామి వర్ధంతి కార్యక్రమం

**వివిధ శాఖల అధికారుల సమక్షంలో వర్ధంతి వేడుకలు**



వరంగల్ ప్రతినిధి డిసెంబర్22 మేజర్ న్యూస్ (సూర్య): కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి వర్ధంతిని పురస్కరించుకుని ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆదివారం అధికారికంగా వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు.జిల్లా రెవిన్యూ అధికారి విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి,జిడబ్ల్యూ ఎంసీ ఉప కమిషనర్ ప్రసన్న రాణి,కలెక్టరేట్ ఏ.ఓ శ్రీకాంత్ తదితరులు వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా డిఆర్ఓ విజయలక్ష్మి మాట్లాడుతూ సుదీర్ఘ కాలం పాటు కేంద్ర మంత్రిగా,పార్లమెంటు సభ్యునిగా ప్రాతినిధ్యం వహించిన వెంకటస్వామి దళిత,బడుగు,బలహీన, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేశారని కొనియాడారు.ఆయన సేవలను గుర్తిస్తూ నిరంతరం స్మరించుకునేలా ప్రభుత్వం అధికారికంగా జయంతి, వర్ధంతి వేడుకలను నిర్వహిస్తోందని అన్నారు. స్వర్గీయ వెంకటస్వామి అడుగుజాడల్లో నడుస్తూ, ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ వర్ధంతి కార్యక్రమంలో వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణగిరి ఆలయంలో పరంజ్యోతి నృత్య ప్రదర్శన

**కళ్ళకు కట్టినట్లుగా శ్రీనివాసుని కళ్యాణం**

**గోదాదేవి గా పరంజ్యోతి నాట్య ప్రదర్శన**

**నాట్యం తో నర్సంపేటకు ప్రత్యేక గుర్తింపు**

నర్సంపేట, డిసెంబరు 22, మేజర్ న్యూస్ (సూర్య):వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణ కేంద్రానికి చెందిన శ్రీ కళాక్షేత్రం నాట్య గురువు మడిపెద్ది పరంజ్యోతి తన 50 మంది శిష్య బృందంతో కలిసి ప్రసిద్ధ పుణ్య క్షేత్రం స్వర్ణగిరిలో నాట్య ప్రదర్శన చేశారు.ఈ నాట్య ప్రదర్శన ధనుర్మాస





ఉత్సవాలలో భాగంగా జరిగింది.ఈ కార్యక్రమంలో గోదా దేవిగా(అలివేలు మంగమ్మ)పాత్రలో పరంజ్యోతి నాట్య ప్రదర్శన చేసి,శ్రీనివాసుని కళ్యాణం కళ్ళకు కట్టినట్లుగా ప్రదర్శించారు.పవళింపు సేవను పరంజ్యోతి శిష్య బృందంతో ప్రదర్శించి దేవా దేవుడికి నీరాజనం సమర్పించారు. పరంజ్యోతి,శిష్య బృందం నాట్య ప్రదర్శన తో నర్సంపేటకు ఒక గుర్తింపు లభించింది.పరంజ్యోతి శిష్య బృందం నాట్య ప్రదర్శన సభికులను విశేషంగా ఆకట్టుకోవడంతో అభినందనలు వెల్లువెత్తాయి.




## అబాకస్ వేద గణిత పోటీల్లో శ్రీ నారాయణ విద్యార్థుల ప్రతిభ




గణపురం రూరల్, డిసెంబర్ 22 మేజర్ న్యూస్ సూర్య:పరకాల లో జరిగిన జోనల్ స్థాయి అబాకస్, వేద గణిత పోటీల్లో శ్రీ నారాయణ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు.వేద గణిత పోటీలో టి.యోగశ్రీ ద్వితీయ ర్యాంకు, జూనియర్ లెవల్-1లో ఎ.హంసిక ప్రథమ ర్యాంకు, అబాకస్ పోటీల్లో సీనియర్ లెవల్-4లో సిహెచ్.అక్షయ ద్వితీయ ర్యాంకు సాధించారు. విజేతలకు నిర్వాహకులు ప్రమోద్ బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు. జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా పరకాలలో జరిగిన కార్యక్రమంలో చైర్మన్ ఎన్.రవి, కరస్పాండెంట్ ఎ.భానుచందర్, ప్రిన్సిపాల్ ఎ.స్రవంతి, ఉపాధ్యాయులు శిరీష, రమ, ప్రశాంత్ లు పాల్గొన్నారు.

## సీఎం కప్ క్రీడల్లో గణపురం విద్యార్థి ప్రతిభ

**జిల్లాస్థాయి సైక్లింగ్ పోటీలో అభిరామ్ ఉత్తమ ప్రతిభ**

**ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతి**






గణపురం డిసెంబర్ 22 మేజర్ న్యూస్ సూర్య: సీఎం కప్ 2024లో భాగంగా నిర్వహించిన జిల్లా స్థాయి సైక్లింగ్ పోటీలు గురువారం జిల్లా కేంద్రంలో నిర్వహించగా గణపురం మండల కేంద్రానికి పసునూటి అభిరామ్ జిల్లాస్థాయి మాస్ సైకిలింగ్ పోటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచాడు ఆదివారం సీఎం కప్ 2024 జిల్లా స్థాయి పోటీలు ముగింపులో భాగంగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా బహుమతి పొందాడు. జిల్లాస్థాయిలో బహుమతి పొందిన పసునూటి అభిరామ్ ప్రస్తుతం ఆదర్శ మోడల్ పాఠశాలలో 8వ తరగతి చదువుతూ ఆటల్లో ఆసక్తి కనబరిచి గెలుపొందడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం అభిరామ్ నుఅభినందించారు.

# కుటుంబాన్ని అడ్డుపెట్టుకొని ఎమ్మెల్యేగా గెలిచినవ్

- తెలంగాణ అభివృద్ధిని అడ్డుకుంటున్న బావ బామ్మర్దులు
- ప్రజల సమస్యలను పక్కకు పెట్టిన కౌశిక్ రెడ్డి కేసీఆర్ కుటుంబాన్ని జోకుతున్నాడంటూ ఫైర్
- దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ఎన్నికలకు రా
- ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి సవాల్ విసిరిన బల్మూరి వెంకట్
- ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఆంబోతు అంటూ ఆ ఆంబోతుకు తాళం వేసుడే అంటూ ఘాటు వ్యాఖ్యలు చేసిన బల్మూరి
- ప్రణవ్ బాబు కాస్త మెతక అని నేను కాస్త రఫ్ కౌశిక్ రెడ్డి కి ధీటుగా స్పందిస్తా
- ప్రణవ్ బాబు, ఎమ్మెల్సీ గా నేను ఇద్దరం కలిసి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తాం



కమలాపూర్ డిసెంబర్ 22 మేజర్ న్యూస్ సూర్య : హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇదే కమలాపూర్ బస్టాండ్ లో గెలిస్తే జైత్ర యాత్రకు వస్తా ఒడిస్తే నా శవ యాత్ర కు రండి అంటూ కుటుంబాన్ని,



సెంటిమెంటును అడ్డుపెట్టుకొని ఎమ్మెల్యేగా గెలిచాడని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఫైర్ అయ్యారు. ఆదివారం హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని అంబాల గ్రామ పర్యటనకు వచ్చిన ఆయన ఇటీవల కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా ఎన్నికైన దేశిని ఐలయ్య గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ని స్థానిక నాయకులు ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన స్థానిక పార్టీ నాయకులు తో కలిసి మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పై హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇష్టం వచ్చినట్లు ఆంబోతులా మాట్లాడితే ఊరుకోమని ఆంబోతు నోటికి తాళం వేస్తామని హెచ్చరించారు. కుటుంబాన్ని అడ్డుపెట్టుకొని ఎమ్మెల్యేగా గెలిచిన నువ్వు పదవికి రాజీనామా చేసి మళ్లీ ఎన్నికలకు రావాలని కౌశిక్ రెడ్డికి ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ సవాల్ విసిరారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి నియోజకవర్గ ప్రజల సమస్యలను పక్కనపెట్టి కెసిఆర్ కుటుంబానికి భజన పరుడి అవతారమెత్తారని మండిపడ్డారు. కెసిఆర్ కుటుంబానికి భజన చేయడానికా నిన్ను నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యేగా ఎన్నుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలను గౌరవించి రైతు సమస్యల కోసం ప్రభుత్వం అసెంబ్లీలో చర్చిస్తుంటే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఫార్ములా రేసు పై, ఇతర సమస్యలపై కేసీఆర్ కుటుంబానికి సపోర్ట్ గా మాట్లాడడం ఏంటని ప్రశ్నించారు. ఎమ్మెల్యేగా అసెంబ్లీలో దళిత స్పీకర్ పట్ల వ్యవహరించిన తీరును యావత్ తెలంగాణ సమాజం గమనించిందన్నారు. ఇప్పటికైనా హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని వినియోగించుకుని నియోజకవర్గ ప్రజల సమస్యలను ప్రజా ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని కౌశిక్ రెడ్డి కి సూచించారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ బాబు కాస్త మెతక అని నేను కాస్త రఫ్ అని ఎమ్మెల్యేకు దీటుగా సమాధానాలు ఇస్తామన్నారు. ప్రణవ్ బాబు నేను ఇద్దరం కలిసి నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి బాటలు వేస్తామని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చూస్తామన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం లా బిఆర్ఎస్ కార్యకర్తలకే ఇండ్లు ఇస్తామన్నట్టు, ఎమ్మెల్యేకు దగ్గరగా ఉన్న వారికి మాత్రమే దళిత బంధు ఇస్తామన్నట్లు కాకుండా ఈ ప్రజా ప్రభుత్వంలో పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లేలా ఒక దృఢ సంకల్పంతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అరుకాల వీరేశలింగం, మార్కెట్ డైరెక్టర్ గట్టు శ్రీధర్ , శివ కృష్ణ,కొండ రమేష్, హనుమన్ ప్రసాద్, ఓదెలు, నర్సింగం, మొగిలిచర్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.



## ఘనంగా వెంకటస్వామి వర్ధంతి వేడుకలు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 22,మేజర్ న్యూస్ (సూర్య ): మాజీ ఎంపీ జి. వెంకటస్వామి వర్ధంతి వేడుకలను ఆదివారం కలెక్టరేట్ కార్యాలయ ప్రధాన సమావేశం మందిరం లో ఘనంగా నిర్వహించారు. మాజీ ఎంపీ జి. వెంకటస్వామి వర్ధంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, కె.వీరబ్రహ్మచారి లు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.



# రాముడు ఎవరో రావణాసురుడు ఎవరో ప్రజలకు తెలుసు

### సమస్యలపై స్పందించకుండా రాజకీయం చేస్తున్నారు

### మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య

హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 22, మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ ప్రజల సమస్యలు పరిష్కరించకుండా వాటిని రాజకీయం చేయడం సరి కాదని మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య అన్నారు. ఆదివారం బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలోని అన్ని పండుగలను అధికారికంగా నిర్వహించామని ప్రతీ పండుగను ప్రజలు సుఖసంతోషాలతో కుటుంబసభ్యులతో ఆనందంగా గడిపేలా, కానుకలు అందేజేయడం జరిగిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను ఇబ్బందిపెడుతోంది తప్ప వారికి మేలు చేయడం లేదు, మూసీ ప్రక్షాళన పేరుతో పేదల ఇళ్లు కూలగొడుతోందన్నారు.హైడ్రా పేరుతో కూల్చివేతలు మొదలుపెట్టి హైదరాబాద్ ప్రతిష్టను దిగజార్చే చర్యలు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందన్నారు. కొత్తగా సినిమా ఇండస్ట్రీని ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తోంది.నిన్నటి అసెంబ్లీలో రాష్ట్రం అప్పుల కుప్పలో కూరుకు పోయిందన్న ముఖ్యమంత్రి కి సంవత్సర పాలనలో విజయోత్సవ మహోత్సవాలకు ఖర్చు ఎక్కడి నుంచి వచ్చిందో తెలుపాలన్నారు. 10 సంవత్సరాల కేసీఆర్ పాలనలో అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. మీడియా ముఖంగా మూడు ప్రశ్నలు అడుగుతున్నా మొదటిగా కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలను తిరిగి ప్రజలకు అందిస్తారా..? రెండోవదిగా మీరు ఇచ్చిన 6 గ్యారంటీ అమలు చేస్తారా ?మూడో ప్రశ్న మీరిచ్చిన గ్యారెంటీలు, హామీలు అమలుకు ఎంత డబ్బులు అవసరమో ప్రజలకు చెప్తారా లేదా అని ప్రశ్నించారు.రాష్ట్ర ఆర్థిక స్థితి గురించి మాట్లాడుతున్న సీఎం ఇటీవల మూసీ ప్రక్షాళన అన్నారు ఆ కార్యక్రమం మీ మ్యానిఫెస్టోలో లేదు అయినా మూసీ ప్రక్షాళన పేరుతో 24 లక్షల ఇండ్లు కూల్చే ప్రయత్నం చేస్తున్నారు. కూల్చివేతలు, నూతన నిర్మాణాలు, విద్యుత్, ఇతర అన్ని ఖర్చులు కలిపితే ఒక లక్ష అరవై వేల కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది, అంత బడ్జెట్ ఉందా అదనపు ఖర్చు ఎక్కడి నుండి తెస్తారని ప్రశ్నించారు. కాస్తయినా ఇంగీతం, బుద్ధి, ఆలోచన, జ్ఞానం తో మాట్లాడాలన్నారు.29 రాష్ట్రాలలో మెరుగైన ఆదాయం మన రాష్ట్రానిదేనని రాష్ట్ర సంపద కు అప్పుకు ఎంత తేడా ఉందో గమనించాలన్నారు.రాష్ట్ర




ఆదాయం 10 ఏండ్లలో మూడు రెట్లు పెరిగింది, తలసరి ఆదాయం సైతం మూడు రెట్లు పెరిగిందని దేశంలోని అన్ని రాష్ట్రాలకు అప్పులు ఉన్నా దేశానికి ఆదాయంతో సమానమైన అప్పు ఉందని తెలియపరిచారు. తెలంగాణ ఆదాయం 100 రూపాయలు అయితే అప్పు కేవలం 27 రూపాయలు మాత్రమే ఇతర రాష్ట్రాలతో పోల్చుకుంటే ఇది ఎంతో మెరుగని, అమెరికాకు 29 ట్రిలియన్ ల ఆదాయంకు అప్పు అంత కంటే ఎక్కువేనని జర్మనీ ఆదాయం అప్పులు సమానంగా ఉన్నాయన్నారు.చర్చ కు రమ్మంటే రారు నిరసన తెలియజేస్తే ఒప్పుకోరు నిన్నటి అసెంబ్లీ సమావేశం చుస్తే సినిమా చూసినట్టే ఉందని తెలిపారు.అదానీ 100 కోట్లు ఇస్తే ఆయన చేసిన పాపాలు పోతాయా అని ప్రశ్నించారు.ఇంకో కాంట్రాక్టర్ గురించి మాట్లాడాడు 200 కోట్లు ఇవ్వగానే మంచోడు అయ్యాడు ఇలా డబ్బులు ఇచ్చిన వారి భజన చేయటం కాంగ్రెస్ పార్టీకే సొంతమన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ తీరు మార్చుకొని ప్రజా సమస్యలు తీర్చాలని సమస్యలు తలెత్తకుండా ప్రజల ఉజ్వల భవిష్యత్తు కోసం కృషి చేయాలని హితవు పలికారు.



# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సి హెచ్ రాజారెడ్డి

స్టేషన్ ఘనపూర్, డిసెంబర్ 22,మేజర్ న్యూస్(సూర్య):అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి అన్నారు.సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఆదివారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సి హెచ్ రాజారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు అందించే ఇందిరమ్మ ఇళ్లలో అసలైన నిరుపేదలకు గుర్తించి వారికి లబ్ది చేకూరే విధంగా కృషి చేయాలని ఎమ్మెల్యేను కోరడం జరిగిందని తెలిపారు. అలాగేస్టేషన్ ఘనపూర్ ను మున్సిపాలిటీగా ఏర్పాటు చేసినందుకు గాను రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.అదే విధంగా మున్సిపాలిటీని చేయడంలో విశేష కృషి చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజా ప్రయోజన కార్యక్రమాలలో సిపిఐ ఎప్పుడు ప్రభుత్వానికి చేయుతనందిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు సుగుణమ్మ,జిల్లా సహాయకార్యదర్శి ఆదిసాయన్న, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎండీ యునస్, రఘునాథపల్లి



మండల కార్యదర్శి కావటి యాదగిరి,స్టేషన్ ఘనపూర్ మండల కార్యదర్శి సముద్రాల రాజు, చిల్పూర్ మండల కార్యదర్శి కుమారస్వామి,జీడీ ఆశీర్వాదం,బూర్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## సీఎంఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే

గణపురం రూరల్ డిసెంబర్ 22 మేజర్ న్యూస్ సూర్య:జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం గణపురం మండలం లక్ష్మారెడ్డి పల్లి గ్రామానికి చెందిన జక్కుల యాదగిరి,మొగిలి మనోహర్ లకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డిల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఒద్దుల విజయ అశోక రెడ్డి,యూత్ అధ్యక్షుడు మామిడాల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ లో అధికారికంగా జి.వెంకటస్వామి వర్ధంతి



ములుగు, సూర్యప్రతినిధి డిసెంబర్ 22 (మేజర్ న్యూస్): కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి వర్ధంతిని పురస్కరించుకుని ప్రభుత్వ ఆదేశాల మేరకు కలెక్టరేట్ కార్యాలయంలో ఆదివారం అధికారికంగా వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. కలెక్టరేట్ సూపర్ఇండెంట్ తహసిల్దార్ క్యాడర్ శ్రీనివాస్ కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామిచిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుదీర్ఘ కాలం పాటు కేంద్ర మంత్రిగా, పార్లమెంటు సభ్యునిగా ప్రాతినిధ్యం వహించిన వెంకటస్వామి దళిత, బడుగు, బలహీన, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేశారని కొనియాడారు. ఆయన సేవలను గుర్తిస్తూ నిరంతరం స్మరించుకునేలా ప్రభుత్వం అధికారికంగా జయంతి, వర్ధంతి వేడుకలను నిర్వహిస్తోందని అన్నారు. వర్ధంతి కార్యక్రమంలో కలెక్టరేట్, ఆర్డీఓ కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.



## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి జైలు శిక్ష

టేకుమట్ల డిసెంబర్ 22 మేజర్ న్యూస్ సూర్య : మద్యపానం సేవించి వాహనం నడిపిన కేసులో ఒకరిని అరెస్టు చేసి జైలుకు పంపినట్లు స్థానిక ఎస్ ఐ గోగికారి ప్రసాద్ తెలిపారు. ఎస్ ఐ జి ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం టేకుమట్ల మండల కేంద్రంలో వాహనాల తరిఖీలు నిర్వహిస్తుండగా కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట మండలం వనతడుపుల గ్రామానికి చెందిన పెనుకుల కుమారస్వామి అనే వ్యక్తిని వాహనం ఆపి తనిఖీలు చేయగా మద్యం సేవించి ఉన్నాడని, బ్రీత్ అనలైజర్ తో పరీక్షలు చేయగా అతిగా మద్యం సేవించి వాహనం నడిపే స్థితిలో లేనందున అరెస్టు చేసి భూపాలపల్లి జిల్లా మెజిస్ట్రేట్ ముందు హాజరపరచగా రెండు రోజుల జైలు శిక్ష విధించడం జరిగిందని,సదరు వ్యక్తిని పరకాల సబ్ జైలుకు తరలించడం జరిగిందని ఎస్ ఐ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ తుల రమేష్ తదితరులు ఉన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



మంగపేట, డిశంబర్ 22, సూర్య(మేజర్ న్యూస్):ములుగు జిల్లా మంగపేట మండలంలోని రమణక్కపేటకి చెందిన తోడేటి రాజేశ్వరికి ఆదివారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. ఇటీవల అనారోగ్యం కారణంగా ప్రైవేటు హాస్పిటల్ లో చికిత్స పొంది అనంతరం సిఎం రిలీఫ్ ఫండ్ కి అప్లై చేసుకోగా, మంజూరు అయినట్టు కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం అని, వైద్య ఖర్చులతో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న ఎంతో మంది నిరుపేదలు తోడ్పాటుగా నిలుస్తుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ కోడం బాలకృష్ణ మరియు కాంగ్రెస్ నాయకులు కొంకతి సాంబశివరావు, గంగేర్ల శీను, యూత్ నాయకులు పత్రి రాజు, కర్రి వేణు, గుమ్మల మల్లికార్జున్, చింతలపల్లి శ్రీను, వరికిల్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# టిఎస్ యూటీఎఫ్ రాష్ట్ర వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలి

### టిఎస్ యూటీఎఫ్ రాష్ట్ర మహాసభల పోస్టర్ ను ఆవిష్కరించిన రాష్ట్ర కార్యదర్శి కె.సోమశేఖర్

హన్మకొండ డిసెంబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య): ఈనెల 28వ తేది నుండి 30 వ తేదీ వరకు నల్గొండ జిల్లకేంద్రం నిర్వహించనున్న విద్య వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలని టి.ఎస్.యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కే.సోమశేఖర్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టి.ఎస్.యూటీఎఫ్ రాష్ట్ర ఆరవ విద్యా వైజ్ఞానిక మహాసభల గోడపత్రికలను ఆయన ఆవిష్కరించారు. టి.ఎస్.యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె. సోమశేఖర్ టీఎస్ జిల్లా నాయకులతో కలిసి జిల్లా కార్యాలయంలో ఆవిష్కరించారు.అనంతరం టి.ఎస్ యూటీఫ్ వరంగల్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తాటికాయల కుమార్, సుజన్ ప్రసాద రావు మాట్లాడుతూ ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి టి.ఎస్.యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలను రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ సంవత్సరం రాష్ట్ర 6వ విద్య వైజ్ఞానిక మహాసభలు నల్లగొండ జిల్లా కేంద్రంలో ఈనెల 28,29,30 తేదీల్లో మూడు రోజులపాటు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ మహాసభల్లో ప్రభుత్వ విద్యారంగంపై మేధావుల ఆధ్వర్యంలో లోతైన చర్చ జరుగుతుందన్నారు. రాబోయే కాలానికి ప్రభుత్వ విద్యా రంగం ,ఉపాధ్యాయుల అభ్యున్నతి కొరకు తగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,రోడ్డు భవనాల శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి , ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి,రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే




జంగయ్య,చావ రవి లు హాజరవుతారని పేర్కొన్నారు.రు. అదేవిధంగా 'భారత ఆర్థిక వ్యవస్థలో మధ్యతరగతి ప్రజలకు ఏం జరుగుతుంది?' అనే అంశంపై ప్రొఫెసర్ కె. నాగేశ్వర్ ప్రసంగం ఉంటుందని,' విద్యలో రాజ్యాంగ విలువలు'అనే అంశంపై ఆంధ్రజ్యోతి పూర్వ సంపాదకులు డాక్టర్ కే శ్రీనివాస్ ప్రసంగం ఉంటుందని ,జాతీయ విద్యా విధానం- ప్రభుత్వ విద్య పై ప్రభావం'అనే అంశంపై ఎస్ఎఫ్ఐ జే.ఎన్.యు జాయింట్ సెక్రెటరీ కుమారి అయిషీ గోష్ ప్రసంగం ఉంటుందని తెలిపారు.అదేవిధంగా సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ ఆధ్వర్యంలో సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించడం జరుగుతుందని, వరంగల్ జిల్లాలోని ఉపాధ్యాయులందరూ పెద్ద సంఖ్యలో హాజరై మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మేకిరి దామోదర్,అన్నా దేవి, కోశాధికారి ఎస్.ఎ రవుఫ్, జిల్లా కార్యదర్శి బి వెంకటేశ్వరరావు,పాక శ్రీనివాస్, కె.రవీందర్, జీ.విజయ్,పోషల కుమారస్వామి, టి.రేణుక,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# టీ తయారు చేస్తూ సమగ్ర శిక్షా ఉద్యోగుల నిరసన

ములుగు, సూర్య ప్రతినిధి డిసెంబర్ 22 (మేజర్ న్యూస్): ములుగు జిల్లా కేంద్రంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె 13వ రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా ఆదివారం టి తయారుచేస్తూ సమగ్ర శిక్ష ఉద్యోగులు నిరసన తెలపడం జరిగింది. గత సంవత్సరం రిలే నిరాహార దీక్షలు చేస్తున్న సమయంలో హనుమకొండలోని ఏకాశిల పార్కు యందు మా దీక్ష శిబిరాన్ని సందర్శించి అప్పటి టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు నేటి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే సమగ్ర శిక్షా ఉద్యోగస్తులను ప్రభుత్వం ఏర్పడ్డ వెంటనే రెగ్యులర్ చేస్తామని రాష్ట్ర నాయకులను భవన్ కు పిలిపించి టీ తాగే లోపు జీవో ఇచ్చి పంపిస్తా అని చెప్పిన తెలంగాణ ముఖ్యమంత్రివర్యులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో ఉధృతంగా నిరవధిక సమ్మె కార్యక్రమాలు చేస్తున్నా స్పం దించకపోవడం విడ్డూరమని, అత్యున్నత సుప్రీంకోర్టు న్యాయస్థానం ఇచ్చిన జియో ప్రకారం సమాన పనికి సమాన వేతనం తక్షణమే ఇవ్వాలని





అదేవిధంగా సమగ్ర శిక్ష ఉద్యోగస్తులందరినీ రెగ్యులర్ చేయాలని, తక్షణమే ఆరోగ్య భీమా,జీవిత భీమా, ప్రభుత్వ ఉద్యోగస్తులకు ఏ విధంగా పదవీ విరమణ బెనిఫిట్స్ ఇస్తున్నారు అదేవిధంగా సమగ్ర శిక్ష ఉద్యోగస్తులకు బెన్ఫిట్స్ ఇవ్వాలని, ఇప్పటివరకు విధుల నిర్వహణలో ఉండి రోడ్డు ప్రమాదాల్లో చనిపోయిన ఉద్యోగస్తులకు తక్షణమే ప్రభుత్వం స్పందించి 20 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు చల్లా భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సోమిడి కరుణాకర్, కోశాధికారి కుమార్ పాడియా, ఉపాధ్యక్షులు ఎండీ ఫిరోజ్, కార్యవర్గ సభ్యులు సుజాత, రమేష్ సమన్వయకర్తలు రాజేశ్వరి, ప్రవీణ్, చిరంజీవి, నీలంబాబు, రమేష్,వసంతరావు, సంజీవ గంగాధర్, సుబ్బారెడ్డి, కళ్యాణి, రవికుమార్, ఉమాదేవి, మమత, నరేష్, చందన, శారద, వనిత దితరులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్టు ప్రభాకర్ కు ఘన నివాళి




భూపాలపల్లి టౌన్ డిసెంబర్ 22 మేజర్ న్యూస్ సూర్య: సీనియర్ జర్నలిస్ట్ రాచర్ల ప్రభాకర్ కు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు,స్థానిక కాకతీయ ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు ఆదివారం ఘనంగా నివాళులర్పించారు. గత ఏడాది సీనియర్ జర్నలిస్టు ప్రభాకర్ అనారోగ్యానికి గురై మృతి చెందిన విషయం తెలిసిందే.

కాగా ఆయన సంవత్సరీకం కార్యక్రమానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై ప్రభాకర్ చిత్రపటానికి పూలమాల వేసి ,నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జర్నలిస్టుగా ప్రభాకర్ చేసిన సేవలు మరువలేనివని అన్నారు.సమాజంలో అన్ని కోణాల్లో అనేక వార్తలు రాసి కీర్తి గడించారని ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు అప్పం కిషన్,బుర్ర కొమురయ్య,పిప్పాల రాజేందర్,ఓద్దుల అశోక్ రెడ్డి,కాకతీయ ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు టీఎస్ జేయు జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సంతోష్,తడుక సుధాకర్,దొమ్మటి రవీందర్,తిక్క ప్రవీణ్, నరేందర్, దేవేందర్,కడపక రవి,మారపల్లి చంద్రమౌళి,పాలకుర్తి.మధు గౌడ్,అశోక్, మధు, బెల్లం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీనివాసరామానుజన్ జయంతి వేడుకలు

స్టేషన్ ఘనపూర్ ,డిసెంబర్22, మేజర్ న్యూస్(సూర్య): ఆదివారం శ్రీనివాసరా మానుజన్ జయంతిని పురస్క రించుకుని జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం చాగల్లు గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో శ్రీనివాసరామానుజన్జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహిం చారు.ఈ సందర్భంగా విద్యార్థులచే వివిధ రకాల గణిత సంబంధమైన పోటీలను ఇంచార్జి ప్రధానోపాధ్యా యురాలు పరమేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.గణిత రంగోలి,గణిత క్విజ్, వ్యాసరచన పోటీ,గణిత ఛారట్స్ తయారీ,ఉపన్యాసం పోటీలు నిర్వహించారు. విద్యార్థులచే గణిత సంబంధిత మోడల్స్ ప్రదర్శించారు.అదేవిధంగా శ్రీనివాస రామానుజన్ ను పోలే విధంగా నందగోపాల్ అనే విద్యార్థిని డ్రాయింగ్ టీచర్ దేవీందర్ కౌర్ తయారుచేయడం కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, కొల్లూరు ప్రకాశం, విజయకుమారి, శాంతి ,లలిత కుమారి,శ్రీనివాస్, సోమరాజు, వెంకటేశ్వర్లు, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.





# విద్యుత్ షాక్ తో పాడి గేదె మృతి

గణపురం రూరల్ డిసెంబర్ 22 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన రైతు పెండేలా కుమారస్వామి కి చెందిన పాడి గేదే ఆదివారం ఉదయం విద్యుత్ షాక్ తో మృతి చెందింది. రోజు మాదిరిగానే మేత కోసం వెళ్లిన పా డికేదే ట్రాన్స్ఫార్మర్ సమీపంలోకి వెళ్లగానే విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందింది. మృతి చెందిన పాడి గేదే విలువ 50 వేలు ఉంటుందని బాధిత రైతు తెలిపారు ప్రభుత్వం తమను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# బాల్య స్మృతులు ఎంతో గొప్పవి అవి మరువలేనివి



జఫర్ గడ్, డిసెంబర్ 22 మేజర్ న్యూస్ సూర్య: బాల్య స్మృతులు మరువలేనివని ఆ అనుభవాలు మళ్లీ గుర్తుండే విధంగా కూనూరు పాఠశాల విద్యార్థులు 50 సంవత్సరాల పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవ వేడుకలు ఇంత పెద్ద ఎత్తున నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. కూనూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1974లో హైస్కూల్ గా ఏర్పడి నేటి 50 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా స్వర్ణోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం జఫర్ గడ్ మండలం కూనూరు జిల్లా పరిషత్ పాఠశాల స్వర్ణోత్సవ ముగింపు వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలను పటిష్ట పరిచేందుకు విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంలో పూర్వ విద్యార్థులు తమవంతు ఆర్థిక సహాయం అందించి పాఠశాలల అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. కూనూరు జిల్లా పరిషత్ పాఠశాల 1974లో ఏర్పాటు అయిందన్నారు. 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అప్పటి నుంచి నేటి వరకు పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఈ స్వర్ణోత్సవ సంబరాలను జరుపుకోవడం గొప్ప విషయం అన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. బాల్య స్మృతులు ఎంతో గొప్పవని అవి మరువలేనివి అని అన్నారు. కార్పస్ ఫండ్ ద్వారా పాఠశాలలో అభివృద్ధి కార్యక్రమాలు, విద్య బోధనకు ఉపయోగపడే ఉపకరణాలు , విద్యార్థులకు ఉపయోగపడే ఇతర కార్యక్రమాలను చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు. ఉమ్మడి వరంగల్

**ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**ముగిసిన స్వర్ణోత్సవ వేడుకలు**

**పెద్ద ఎత్తున పాల్గొన్న 50 సంవత్సరాల పూర్వ విద్యార్థులు**

**ఎమ్మెల్యే గారికి ఘన స్వాగతం పలికిన పూర్వ విద్యార్థులు**

**పాఠశాలల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు ముందుకు రావాలి**

**ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలి**

**వచ్చే విద్యా సంవత్సరానికి 12 కంప్యూటర్లు అందజేస్తాను**



జిల్లాలోనే ఆదర్శ పాఠశాలగా కూనూరు పాఠశాలను తీర్చిదిద్దాల్సిన బాధ్యత మీ అందరి పైన ఉందన్నారు. వచ్చే విద్యా సంవత్సరానికి 12 కంప్యూటర్లను అందజేస్తానని తెలిపారు. విద్యార్థులకు టెక్నాలజీని పరిచయం చేయడంతో పాటు వారిని అందులో నిష్ణాతులు చేస్తే పోటీ ప్రపంచంలో నిలదొక్కుకుంటారని పేర్కొన్నారు. త్వరలో పాఠశాలకు కాంపౌండ్ వాల్ తో పాటు సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్ అదనపు గదుల నిర్మాణం కొరకు మంజూరు ఇస్తానన్నారు. కార్పస్ ఫండ్ ద్వారా పాఠశాలకు మిని బస్సును



ఏర్పాటు చేయాలన్నారు. ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని అన్నారు. విద్యార్థులను సొంత పిల్లలుగా చూసుకుంటూ వారిలో ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు. కూనూరు గ్రామం అంటే తనకు ప్రత్యేక అభిమానం ఉందన్నారు. తనను ఎమ్మెల్యేగా ఆశీర్వదించిన తర్వాత కూనూరుకు బ్రిడ్జిలు ఏర్పాటు చేశానని, సబ్ స్టేషన్, ప్రైమరీ హెల్త్ సెంటర్ లతోపాటు సిసి రోడ్లను అభివృద్ధి చేశానని తెలిపారు.ఈ కార్యక్రమంలో సభ అధ్యక్షులు నాగమల్ల అశోక్, స్పెషల్ క్లాస్ కాంట్రాక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి, కమిటీ సభ్యులు, జైపాల్ రెడ్డి, నెల్లుట్ల వాసు, ఆకుల కుమార్ ,జితిన్ అజయ్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



# రామకోటి రాసి నిరసన తెలిపిన సమగ్ర శిక్ష ఉద్యోగులు



## కొనసాగుతున్న సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మె

భూపాలపల్లి సూర్య ప్రతినిధి డిసెంబర్ 22 మేజర్ న్యూస్ :ఉద్యోగాలను క్రమబద్ధీక రించాలని విద్యాశాఖ సమగ్ర శిక్షా విభాగం కాంట్రాక్ట్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు కలెక్టరేట్ ఎదుట చేస్తున్న సమ్మె ఆదివారం 13వ రోజుకు చేరుకుంది. సెలవు దినం కావడంతో పిల్లలతో కలిసి దీక్ష శిబిరంలో పాల్గొన్నారు. పర్మనెంట్ కావాలని రామకోటి, శివకోటి రాసి నిరసన తెలిపారు. అనంతరం క్రిస్మస్ వేడుకలు నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. జిల్లా అధ్యక్ష, కార్యదర్శి ఎం.డీ చాంద్ పాషా, తోకల వేణు మాట్లాడుతూ... గత 18 సంవత్సరాలుగా సేవలందిస్తున్న తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. 2023లో వరంగల్ లో చేపట్టిన రాష్ట్రవ్యాప్త ఆందోళనకు అప్పటి కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు, ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి సంఘీభావం ప్రకటించారని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రెగ్యులర్ చేస్తామని మాటిచ్చారని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయినా సీఎం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సమగ్ర శిక్షా



ఉద్యోగుల సంఘం భాద్యులు కంకల రాజయ్య, చల్ల సునీత, సత్యనారాయణ, భవాని, నరేష్, కనకలక్ష్మి, రజిత, శ్రీనివాస్, నిర్మల, మహేందర్, సుదర్శన్, శ్రీలత, వరప్రసాద్, రమేష్, వసంత పాల్గొన్నారు.



# తోటి తెగ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులుగా గుర్రం రఘు తోటి

గీసుగొండ డిసెంబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య)మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన గుర్రం రఘు తోటి ఉమ్మడి వరంగల్ జిల్లా తోటి తెగ జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీల హక్కుల కోసం నిత్యం పోరాటం చేస్తామని,తమ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేస్తానన్నారు.ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన కార్యవర్గానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.కాగా ఉపాధ్యక్షులుగా ఆకుల రమేష్,గుర్రం హరీష్,సోయం వెంకటస్వామి ఉన్నారు.ప్రధాన కార్యదర్శిగా గుర్రం మధు,సహాయ కార్యదర్శులుగా హెడ్మాకి సదానందం,గుర్రం అజయ్,కోశాధికారిగా ఆకుల యాదగిరి,ప్రచార కార్యదర్శులుగా సోమ శరత్ బాబు,గుర్రం శేఖర్,గేడెం క్రాంతి,కార్యవర్గ సభ్యులుగా ఆకుల కుమారస్వామి,సోమ జగదీశ్వర్,గుర్రం ప్రశాంత్ ,కుమ్రం శ్రీనివాస్,గుర్రం రమేష్,గేడెం కార్తీక్ ఎన్నికయ్యారు.గౌరవ సలహాదారులుగా రవీందర్,సోమ సాంబయ్య (బొడ్డు చింతలపల్లి),గౌరవ అధ్యక్షులుగా సోమ సాంబయ్య( టీచర్ )ఎన్నికయ్యారు.

# వెంకటస్వామి గొప్ప రాజకీయవేత్త

### అదనపు కలెక్టర్ అశోక్ కుమార్

భూపాలపల్లి టౌన్ డిసెంబర్ 22 మేజర్ న్యూస్ సూర్య:కేంద్ర మాజీ మంత్రి స్వర్గీయ జి. వెంకటస్వామి గొప్ప రాజకీయ వేత్తని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు.ఆదివారం ఐడిఓసి కార్యాలయంలో స్వర్గీయ వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటస్వామి వర్ధంతిని రాష్ట్ర ప్రభుత్వం 'స్టేట్ ఫంక్షన్' గా నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. వెంకట స్వామి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేశారని తెలిపారు. సామాజిక సమానత్వం కోసం సాగించిన ఉద్యమాలు, శ్రామిక వర్గాల అభ్యున్నతికి చేసిన కృషి అభినందనీయమని అన్నారు. తాను చేపట్టిన పదవులకు వన్నె తెచ్చిన గొప్ప రాజకీయవేత్తని ఆయన సేవలను కొనియాడారు.సుదీర్ఘ కాలం పాటు కేంద్ర మంత్రిగా, పార్లమెంటు సభ్యునిగా ప్రాతినిధ్యం వహించిన వెంకటస్వామి దళిత, బడుగు, బలహీన, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేశారని, ఆయన సేవలను గుర్తిస్తూ నిరంతరం స్మరించుకునేలా ప్రభుత్వం అధికారికంగా జయంతి, వర్ధంతి వేడుకలను నిర్వహిస్తోందని అన్నారు. స్వర్గీయ వెంకటస్వామి అడుగుజాడల్లో



నడుస్తూ, ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి సహకరించండి

### ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, ప్రణవ్ బాబు లను కలిసిన ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు



కమలాపూర్ డిసెంబర్ 22 మేజర్ న్యూస్ సూర్య : కమలాపూర్ మండల కేంద్రంలోని తీగల బావి వద్ద గల హనుమాన్ గుడి అభివృద్ధికి సహకరించాలని కోరుతూ కమలాపూర్ మండల పర్యటనకు వచ్చిన ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, ప్రణవ్ బాబు లను ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కలిశారు. ఆలయంలో నెలకొన్న సమస్యలను వారికి వివరించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, ప్రణవ్ బాబు తప్పకుండా తమ వంతు సహకారం ఉంటుందని, ప్రభుత్వపరంగా కూడా ఆలయ అభివృద్ధికి సహకారం అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు జనార్ధన్, రమేష్, రంజిత్, రాజేష్ కుమార్, కిషోర్, అరుణ్ కుమార్, కిట్టు, అఖిల్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు

### గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకే సీఎం కప్ పోటీలు- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

భూపాలపల్లి సూర్య ప్రతినిధి డిసెంబర్ 22 మేజర్ న్యూస్: క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందనిఓగ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకే సీఎం కప్ పోటీలు నిర్వహిస్తున్నామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు₹ అన్నారు. ఆదివారం భూపాలపల్లి క్రిష్ణకాలనీ లోని అంబేద్కర్ స్టేడియంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి చిర్ర రఘు గౌడ్ ఆధ్వర్యంలో సీఎం కప్ క్రీడల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ





కార్యక్రమానికి, ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గతంలో క్రీడల పట్ల అంతగా ఆసక్తి చూపని వారు సైతం సీఎం రేవంత్ రెడ్డి క్రీడారంగానికి ఇస్తున్న ప్రోత్సహం వల్ల రాష్ట్రవ్యాప్తంగా అసక్తి చూపుతున్నారన్నారు. ప్రతీ జిల్లా కేంద్రంలో, నియోజకవర్గ కేంద్రాల్లో స్టేడియాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. క్రీడల్లో రాణించి పతకాలు సాధించిన వారికి ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో రెండు శాతం రిజర్వేషన్ వెసులు బాటు ఉంటుందని, తద్వారా ప్రభుత్వ కొలువులు కూడా పొందవచ్చన్నారు. జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచిన క్రీడాకారుల జట్లకు ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

# ఉద్దేశపూర్వకంగానే అంబేద్కర్ పై వ్యాఖ్యలు చేసిన అమీషా

### సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు రాపర్తి సోమయ్య

జఫర్ గడ్, డిసెంబర్ 22 మేజర్ న్యూస్ సూర్య: అంబేద్కర్ పై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఉద్దేశ్య పూర్వకంగానే అంబేద్కర్ పై వ్యాఖ్యలు చేశారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య ఆరోపించారు. ఆదివారం మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో అమిత్ షా వాక్యాలను ఖండిస్తూ అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ముఖ్యఅతిథిగా సోమయ్య హాజరై మాట్లాడుతూ ఇప్పుడు ఈ దేశానికి రాజ్యాంగం పనికిరాదని అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్చి మనుధర్మాన్ని శాస్త్రాన్ని రాజ్యాంగంలో చో అమలు చేయాలని కుట్రలో భాగంగానే అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాతను కించపరిచేలా, ఈ దేశ ప్రజలను అవమానించేలా, పార్లమెంటు నిస్సిగ్గుగా మాట్లాడాలని విమర్శించారు.

బీహార్ అంబేద్కర్ ఆనాడే మన సంస్కృతిని వ్యతిరేకించి ఇది అమలు జరుగుతే అణగారిన వర్గాల స్థితిగతులు మరింత దయనీయంగా మారుతాయని ప్రజలను మేల్కొల్పడం కోసం తాను స్వయంగా మన సంస్కృతిని తగలబెట్టారని అన్నారు. దీన్ని జీర్ణించుకోలేని ఆర్ఎస్ఎస్ బిజెపిలో అంబేద్కర్ అన్న గిట్టడం లేదని, హిందుత్వ భావాజాలాన్ని ప్రజల్లోకి నొప్పించడం వీలు కావడం లేదని కుట్ర బుద్ధితో ఇలాంటి వ్యాఖ్యలు చేసి దేశ ప్రజల మధ్య విభజన రేఖలు గీసి రెచ్చగొట్టి మత కల్లోలాలు సృష్టించి పగ్గం



గడుపుకోవాలని చూస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గుండెబోయిన రాజు, సిపిఎం మండల కమిటీ సభ్యులు కాట సుధాకర్ , ఏం పెళ్లి అజయ్, రాజు , గబ్బెట కొమురయ్య, సాకి నరసింగం, ఎర్ర రవి, శోభ ,కొమురయ్య, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల భాదతో రైతు ఆత్మహత్య



కురవి (సీరోల్ ),డిసెంబర్ 22,మేజర్ న్యూస్ (సూర్య): అప్పుల భాదతో రైతు ఆత్మ హత్య కు పాల్పడిన సంఘటన ఉమ్మడికురవి సీరోల్ మండలం పరిధి లోని స క్రాం నాయక్ తండాలో ఆదివారం చోటుచేసుకుంది. సీరోల్ ఎస్ ఐ సి హెచ్ నగేష్ తెలిపిన వివరాల ప్రకారం తేజవత్ శ్రీను (38)తన కుటుంబ,వ్యవసాయ ఆర్థిక అవసరాల నిమిత్తం అప్పు చేశాడని, తనకు కలిగిన ఆర్థిక ఇబ్బందులను తట్టుకోలేక శనివారం రోజు సాయంత్రం 05.00 గంటల సమయంలో పురుగులమందు తాగి ఆత్మ హత్య కు పాల్పడగా కుటుంబ సభ్యులు హుటాహుటిన జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. చికిత్సపొందుతూ ఆదివారం తెల్లవారు జామున 2 గంటల సమయంలో మరణించినాడు. మృతుని సోదరుడు తేజవత్ శక్రు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## విద్యుత్ ఘాతానికిలోనై వ్యక్తి మృతి



నెల్లికుదురు డిసెంబర్ 22 మేజర్ న్యూస్(సూర్య) మండలంలో విద్యుత్ ఘాతానికి లోనై వ్యక్తి దుర్మరణంచెందినట్లు ఎస్సై రమేష్ బాబు తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం మండలంలోని రాజులకొత్తపల్లిగ్రామంలో పోస్ట్ మాన్ గావిధులునిర్వహిస్తున్న అబ్బాస్ అలీ (59) ఉదయం సుమారు ఎనిమిది గంటల ప్రాంతంలోవారి ఇంటి ముందు ఉన్న రేకులపైకోతులు ఎగరడంతోరేకులు సరి చేస్తూ రేకులకు ఆనుకొని ఉన్న కరెంటు వైర్ కారణంగా విద్యుత్ షాక్ కి లోనై మృతి చెందినట్లు తెలిపారు. మృతునిభార్య మహమ్మద్ యాకుబ్ బీ ఇచ్చిన ఫిర్యాదుమేరకుతన భర్త మరణం పై ఎవరిపై ఎటువంటి అనుమానం లేదనితెలపడంతో ఫిర్యాదు నమోదు చేసుకున్నామని తెలిపారు.

# గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ చిర్ర యాకాంతం గౌడ్



### శ్రీ వివేకవర్ధిని హైస్కూల్లో ఘనంగా రామానుజన్ జయంతి వేడుకలు

కేసముద్రం,డిసెంబర్ 22, మేజర్ న్యూస్ (సూర్య): గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ అని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ అన్నారు. మండలంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ లో ఆదివారం ప్రపంచ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం యాకాంతం గౌడ్ మాట్లాడుతూ.. చిన్న వయసులోనే ప్రపంచంలో మేటి గణిత మేధావిగా గుర్తింపు పొందిన వ్యక్తి శ్రీనివాస రామానుజన్ అని అన్నారు. నిత్యజీవితంలో ప్రతి వ్యవస్థ గణితంతో ముడిపడి ఉంటుందని, అన్ని గణితానికి సంబంధించిన మూలాల నుంచి రూపొందించ బడ్డాయి అన్నారు. విద్యార్థులు గణితంపై ఎక్కువ మక్కువ పెంచుకోవాలన్నారు. నిరంతరం సాధన చేస్తే గణితం సులభంగా అవుతుందన్నారు. గణితంలో నైపుణ్యం పెంపొందించుకుంటే ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయ న్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ చిర్ర నరేష్ ,విద్యార్థులు పాల్గొన్నారు.

# విజ్ డమ్ హైస్కూల్ లో గణిత మాంత్రికుడు శ్రీనివాస రామానుజన్ జాతీయ గణిత దినోత్సవ వేడుకలు







నర్సంపేట, డిసెంబరు 22,మేజర్ న్యూస్ (సూర్య):ప్రముఖ భారతీయ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ అయ్యంగార్ జయంతి సందర్భంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు విజ్ డమ్ హై స్కూల్ లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శ్రీనివాస రామానుజన్ గారి చిత్రపటానికి మాలార్పణ చేసి గణిత ఒలంపియాడ్ పరీక్ష మరియు క్విజ్ పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విజ్ డమ్ హై స్కూల్ డైరెక్టర్ జావేద్ గారు మాట్లాడుతూ అతిపిన్న వయసులోనే శ్రీనివాస రామానుజన్ గారు గణితంలో ఎన్నో ఆవిష్కరణలు చేయడం జరిగిందని, ప్రపంచ గణిత శాస్త్రవేత్తలే తన మేధాశక్తికి ఆశ్చర్యపోయారని, 33 సంవత్సరాల వయసులోనే తను మరణించాడని, తాను ఇంకా జీవించి ఉంటే గణితంలో మరెన్నో ఆవిష్కరణలకు కేంద్ర బిందువుగా ఉండేవాడని తెలిపారు. ఈ సందర్భంగా గణిత ఉపాధ్యాయులు శివరాజ్ విద్యార్థినీ, విద్యార్థులు మరియు ఉపాధ్యాయులచే గణిత ప్రతిజ్ఞను చేయించడం జరిగింది. విద్యార్థులు సైతం బాల్య దశ నుండే గణితం పై మక్కువ పెంచుకొని గణితంలో రాణించాలని, గణితం లేనిదే మనం మనుగడ సాగించలేమని గణిత ఉపాధ్యాయులు శివరాజ్, కుమారస్వామి, జాఫర్, సతీష్ కుమార్, సురేష్, చాంద్ పాషా, హరీష్, ఇనాయత్, భారతి, మానసలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ %d% ప్రిన్సిపాల్ జావేద్, కరస్పాండెంట్ జహంగీర్, అకాడమిక్ అడ్వైజర్ నాజియా ఇక్బాల్, ప్రీ స్కూల్ ప్రిన్సిపాల్ ఫహీం సుల్తానా, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్, హారిక, వీరభద్రయ్య, ప్రశాంత్ కుమార్, రియాజ్, రాజేష్, పృధ్వి లతోపాటు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# యువతే బీజేపీ కి బలం





### మోదీ బాటలో యువత

### బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

నర్సంపేట, డిసెంబరు 22,మేజర్ న్యూస్ (సూర్య): చేన్నరావుపేట మండల అధ్యక్షులు దుంక దువ్వ రంజిత్ ఆధ్వర్యంలో వివిధ గ్రామాల నుండి వచ్చిన యువతను బీజేపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా. రాణా ప్రతాప్ రెడ్డి. మాట్లాడుతూ యువతే బీజేపీ కి బలం.మోదీ బాటలో యువత రాజకీయాల్లో రాణించాలని తెలియజేశారు, రాజకీయాల్లో యువతకు భారతీయ జనతా పార్టీ పెద్దపీట వేస్తుందని తెలియజేశారు, జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ తరపున యువతకే పెద్ద ప్రాధాన్యత వేసి మెజార్టీ స్థానాలను కైవసం చేసుకుంటామని తెలియజేశారు. ఈ సందర్భంగా చెరువుకొమ్ము తండ, ఎల్లాయిగూడెం నుండి యువకులు పాల్తీయ శశిందర్, భూక్యా రాజు, జరుపుల రవి మరియు బోడ శ్రీనివాస్ బిజెపి కండువా కప్పుకొని పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుడిపూడి రాధాకృష్ణ, నర్సంపేట రూరల్ మండల అధ్యక్షులు గంగిడి మహేందర్ రెడ్డి, నెక్కొండ మండల అధ్యక్షులు నాయిని అశోక్, యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, యువ మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు, యువమోర్చా నాయకులు అబ్బరబోయిన రాజు, భూక్య సుధాకర్, పడిదం హరికృష్ణ, రాజ్ గోపాల్ యువమోర్చా నాయకులు పార్టీ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఎమ్మెల్యే ల దిష్టి బొమ్మ దగ్ధం



### దళిత హక్కుల పోరాట సమితి

వరంగల్ ప్రతినిధి డిసెంబర్22 మేజర్ న్యూస్ (సూర్య)ఖిలా వరంగల్ మండలము అండర్ బ్రిడ్జి జీపుల అడ్డ వద్ద దళిత హక్కుల పోరాట సమితి వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సంఘీ ఎలేందర్, జన్ను రవి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేల దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది.వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒక దళితుడు స్పీకర్ పదవిలో ఉండడం జీర్ణించుకోలేక వారి పార్టీ అధ్యక్షుల ఆదేశానుసారం టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీష్ రావు,కౌశిక్ రెడ్డి ల కుల దురహంకార మదంతో దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్ పై దాడి చేయడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు.గత ప్రభుత్వంలో ఎమ్మెల్యే లైన సంపత్,కోమటిరెడ్డి వెంకటరెడ్డి లను అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేసినట్టు వీరిని కూడా అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.సీపీఐ జిల్లా నాయకులు దామెర కృష్ణ వరంగల్ మండల కార్యదర్శి జన్ను శంకర్, హరిబాబు,సుమ,మంద నవీన్,మేకల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ పోటీలలో బంగారు పతకం సాధించిన జెడ్పిహెచ్ఎస్ విద్యార్థి



వరంగల్ ప్రతినిధి డిసెంబర్22 మేజర్ న్యూస్ (సూర్య)జిల్లా యువజన క్రీడల అభివృద్ధి అధికారి సత్యవాణి ఆధ్వర్యంలో వరంగల్ నగరంలోని ఓ సిటీ మైదానంలో సీఎం కప్ అథ్లెటిక్స్ వరంగల్ జిల్లా స్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు.ఈ పోటీలలో భాగంగా సబ్ జూనియర్స్ అథ్లెటిక్ విభాగంలోని జావలిన్ త్రో కిడ్స్ విభాగంలో ఖానాపూర్ మండలంలోని జెడ్పిహెచ్ఎస్ ధర్మారావుపేట పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి కర్రె చరణ్ ప్రతిభ చాటాడు.తన జావలిన్ త్రో లో 27 మీటర్ల దూరం విసిరి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పథకానికి ఎంపికయ్యాడు. చరణ్ ప్రతిభను గుర్తించి జిల్లా స్థాయి క్రీడా అధికారులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. శనివారం జరిగిన ముగింపు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్య శారద డివైఎస్ఓ సత్యవాణి ఒలంపిక్స్ అసోసియేషన్ కార్యదర్శి బి కైలాస్ యాదవ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జిల్లా కార్యదర్శి సారంగపాణి తదితరులు చరణ్ ను అభినందించి బంగారు పథకం తో పాటు ప్రశంసా పత్రాన్ని అందించారు.పాఠశాలకు చెందిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు ఏ శ్రీనివాస్ చరణ్ కు గత కొంతకాలంగా జావెలిన్ త్రో లో ప్రత్యేక శిక్షణ అందిస్తున్నాడు.ఈ సందర్భంగా ఆదివారం శ్రీనివాస్ తో పాటు చరణ్ లను పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఎం.రతన్ సింగ్,ఉపాధ్యాయులు, పలువురు ప్రముఖులు రంగశాయిపేట లో జరిగిన కార్యక్రమంలో ప్రశంసించి అభినందించారు.

### ముళ్ల పొదలు తొలగించిన పోలీసులు



మొగుళ్ళ పల్లి డిసెంబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య )వాహనాల రాకపోకలకు ప్రమాద కరంగా మారిన ముల్కలపల్లి- పర్లపల్లి గ్రామాల మధ్య మూల మలుపుల పక్కన ఉన్న చెట్లను భూపాలపల్లి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మొగుల్లపల్లి ఎస్ ఐ బి అశోక్ ఆధ్వర్యంలో జెసిబి సహాయంతో తొలగించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు విజయ్,రవిలు పాల్గొన్నారు.

### శబరిమల వెళ్లే అయ్యప్ప భక్తులు బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోండి

### సీనియర్ గురుస్వామి నిమ్మల శేఖర్.



తొర్రూరు డిసెంబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య)శబరిమల వెళ్లే అయ్యప్ప భక్తులు తొర్రూరు నుండి శబరిమలై వెళ్లేందుకు బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ గురుస్వామి నిమ్మల శేఖర్ విజ్ఞప్తి చేశారు. నిమ్మల శేఖర్ తెలిపిన వివరాల ప్రకారం డిసెంబర్ 22 నుండి జనవరి 8వ తేదీ వరకు శబరిమల వెళ్లే ప్రత్యేక రైలు రద్దు అయినవి... కావున శబరిమల వెళ్లడానికి రైలు కోసం ఎదురుచూస్తున్న అయ్యప్ప భక్తుల సౌకర్యార్థం బస్సు సౌకర్యాన్ని కల్పించడం జరిగిందని అయ్యప్ప భక్తులు ఈ విషయాన్ని గమనించి డిసెంబర్ 29 న 7 రోజులు ట్రిప్ 8000/- జనవరి 9 న 10 రోజుల ట్రిప్ 9000/- బిక్ష , అల్పాహారం సవకార్యములు కల్పించడం జరిగిందని అయ్యప్ప భక్తులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బస్సు సౌకర్యాన్ని వినియోగించు కోవాలనుకునే అయ్యప్ప భక్తులు 9704602957 సెల్ నెంబర్ ను సంప్రదించాలని నిమ్మల శేఖర్ కోరారు.

## మైత్రి హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్

### డాక్టర్ .జి బాలు నాయక్ ఎండి జనరల్ ఫిజీషియన్

### డాక్టర్ పైసల్ ఎం ఎస్ ఆర్థోపెడిక్






మహబూబాబాద్ టౌన్, డిసెంబర్ 22, మేజర్ న్యూస్(సూర్య): మహబూబాబాద్ పట్టణంలో 21 వ వార్డు కంకరబోడ్ ఏరియాలో మైత్రి హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది డాక్టర్ జి బాలు నాయక్ ఎమ్ డి జనరల్ ఫిజిషియన్ మరియు డా: ఫైసల్ ఎమ్ ఎస్ ఆర్థో ట్రామా అండ్ జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్ హాజరై సుమారు 200 మంది నిరుపేదలు క్యాంపు కు హాజరై రోగ నిర్ధారణ పరీక్షలు అనగా బిపి షుగర్ అస్తమా లాంటి పరీక్షలు చేసి అవసరానికి అనుగుణంగా నెల రోజులకు సరిపడా మందులు ఉచితంగా అందచేయడం జరిగింది 21 వార్డ్ ప్రజలు మైత్రి మల్టీ స్పెషలిటీ వారి ఆరోగ్య శిబిర సేవలు సద్వినియోగం చేసుకున్నారు ఈ సందర్భంగా మైత్రి హాస్పిటల్ యాజమాన్యం డాక్టర్ బాలు నాయక్ మాట్లాడుతూ మా మైత్రి హాస్పిటల్ లో అదునాతన సౌకర్యాలతో కార్పొరేట్ హాస్పిటల్ కు దీటుగా వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు ఆర్థో స్పెషలిస్ట్ డాక్టర్ ఫైసల్ మాట్లాడుతూ తీవ్రంగా మోకాళ్ళ నొప్పులతో బాధ పడేవారు ఇంజక్షన్స్ తో తగ్గించవచ్చని మోకాళ్ళ చిప్ప మార్పిడి మరియు అరుగుదల గుజ్జు పెరగడం తగ్గడం లాంటి అన్నింటిని కాళ్ళు చేతులు విరిగిన వారికి మరియు ప్రమాదం లో గాయపడిన వారికి రాడ్స్ వేసి మెరుగైన చికిత్స అందిస్తున్నామ్మని మా హిస్పిటల్ నందు ఆరోగ్య శ్రీ సౌకర్యం ఉన్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో 21వ వార్డ్ కౌన్సిలర్ సలీం,రియాజ్,బాబీ, రమేష్, ఎస్ డి యాసుఫ్, ఎమ్ డి అసిఫ్, ఫారుక్, ఖాజా పాషా, షాంషు, ఫాహధ్ మరియు మైత్రి హాస్పిటల్ సిబ్బంది వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## పోలీసుల ఆధ్వర్యంలో వెంకటస్వామి వర్ధంతి వేడుకలు




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 22మేజర్ న్యూస్ (సూర్య ):మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో మాజీ ఎంపీ జి వెంకటస్వామి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతిరావు పూలమాల వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఆయన వెంట పోలీస్ అధికారులు, సిబ్బంది ఉన్నారు

## ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి సహకరించండి





**- ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, ప్రణవ్ బాబు లను కలిసిన ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు**

**- మా వంతు సహకారం అందిస్తామని, ప్రభుత్వం నుండి కూడా సహకారం అందేలా కృషి చేస్తామన్న ఎమ్మెల్సీ వెంకట్, ప్రణవ్ బాబు**

కమలాపూర్ డిసెంబర్ 22 మేజర్ న్యూస్ సూర్య :- కమలాపూర్ మండల కేంద్రంలోని తీగల బావి వద్ద గల హనుమాన్ గుడి అభివృద్ధికి సహకరించాలని కోరుతూ కమలాపూర్ మండల పర్యటనకు వచ్చిన ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, ప్రణవ్ బాబు లను ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కలిశారు. ఆలయంలో నెలకొన్న సమస్యలను వారికి వివరించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, ప్రణవ్ బాబు తప్పకుండా తమ వంతు సహకారం ఉంటుందని, ప్రభుత్వపరంగా కూడా ఆలయ అభివృద్ధికి సహకారం అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు జనార్ధన్, రమేష్, రంజిత్, రాజేష్ కుమార్, కిషోర్, అరుణ్ కుమార్, కిట్టు, అఖిల్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలీలు ఐక్యంగా ఉండి సమస్యలు సాధించుకోవాలి



కేసముద్రం,డిసెంబర్ 22, మేజర్ న్యూస్ (సూర్య): పద్మశాలీలు ఐక్యంగా ఉండి సమస్యలు సాధించుకోవాలని మహబూబాబాద్ జిల్లా సెషన్స్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ చిలకమారి వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో సంఘం మండల అధ్యక్షుడు సామల నర్సయ్య అధ్యక్షతన విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.సమావేశా నికి చిలకమారి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ..పద్మ శాలీలు ఐకమత్యంతో సంఘ అభివృద్ధికి దోహదపడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపా ధ్యక్షుడు సామల ఉపేందర్,కార్యదర్శి అనుమాండ్ల సమ్మయ్య, కోశాధికారి మామిడాల శ్రీనివాస్,పట్టణ అధ్యక్షులు చిట్యాల వీరన్న,యూత్ అధ్యక్షులు చలమల్ల కిరణ్,భవన నిర్మాణ కమిటీ కన్వీనర్ సామల రమేష్,సహాయ కార్యదర్శి అందే సాంబయ్య,పట్టణ ఉపాధ్యక్షుడు సామల లింగమూర్తి,కార్యదర్శి మాద కుమార్,కోశాధికారి మిడతన ప్రకాష్,కుసుమ సాంబమూర్తి,గుండు శ్రీనివాస్,శంకర్ లింగం తోపాటు పలువురు పద్మశాలి కులస్తులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి బాలికల కబడ్డీ పోటీలలో ప్రథమ స్థానం సాధించాలి



**-ఎంఈఓ రామదాసు**

**ముగిసిన బాలబాలికలకబడ్డీ కోచింగ్ శిబిరాలు**

నెల్లికుదురుడిసెంబర్ 22మేజర్ న్యూస్(సూర్య) విద్యార్థులు కబడ్డీ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలవాలని మండల విద్యాశాఖ అధికారి ఎ.రామదాసు అన్నారు.శనివారం మండలంలోని ఆలేరు గ్రామంలోగత ఆరు రోజులుగాబాబు బాగా జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కబడ్డీబాల బాలికల శిక్షణశిబిరాల ముగింపు సమావేశాన్నిజిల్లా కమిటీఅసోసియేషన్ అధ్యక్షులు మద్ది వెంకటరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగానెల్లికుదురు విద్యాశాఖ అధికారి రాందాస్,సీరోలువిద్యాశాఖ అధికారి లచ్చిరాం నాయక్,జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘ వీరన్న పాల్గొని క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ హైదరాబాదులోడిసెంబర్ 22నజరిగే రాష్ట్ర స్థాయి పోటీలలోప్రథమ స్థానం గెలవాలనిఆకాంక్షించారు.అనంతరం క్రీడాకారులకు శ్రీరామ్ శేఖర్ దాతగా నిలిచిస్పోర్ట్స్ టి షర్ట్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలోఅసోసియేషన్ ఉపాధ్యక్షులు తోటఏకాంబరం,గంధసిరి శ్రీనివాస్,గుంటుక కుమారస్వామి, కోశాధికారిఈసం స్వామి,సంయుక్త కార్యదర్శులు బానోతు చాంప్లనాయక్,బీసు యాకన్న,రసమల్ల అనిల్,ఈసీ మెంబర్లు మహమ్మద్ ఇమామ్,మడతపల్లి శ్రీను,నూకల అన్వేష్,పెసరఅఖిల్,చీరాల రామ్ చరణ్,తేజ సీనియర్ కబడ్డీ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

**రాష్ట్రస్థాయి పోటీల్లో డిపిఎస్ వరంగల్ విద్యార్థులకు**

**ప్రథమ స్థానం**

**డిపిఎస్ కరస్పాండెంట్ రవికిరణ్ రెడ్డి**




ధర్మసాగర్ డిసెంబర్ 22 (మేజర్ న్యూస్) రాష్ట్రస్థాయి చెకు ముకి పోటీల్లో వరంగల్ డిపిఎస్ విద్యార్థులకు ప్రథమ స్థానం లభించినట్లు పాఠశాల కరస్పాండెంట్ రవి కిరణ్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ డిసెంబర్ 14 ,15, 16 తేదీల్లో రాష్ట్రంలోని ఆదిలాబాద్ జిల్లాలో నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్ట్ లో పెండ్యాల విద్యార్థులు ఈ ఘనత సాధించినట్లు ఆయన తెలిపారు. మూడు దశలో జరిగిన ఈ పోటీల్లో 8వ తరగతికి చెందిన వెంకట్ దుకుల్,, 9వ తరగతి చెందిన సూర్య హనీష్, పదవ తరగతి క్రితీష్ ఝ లు పాఠశాల స్థాయిలో ప్రథమ స్థానం, మండల స్థాయిలో ప్రథమ స్థానం, జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం పొంది చివరకు ఆదిలాబాద్ లో జరిగిన పోటీల సైతం రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం సాధించారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఇన్నారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు మనోహర్, సురేష్ ,రాజేష్ లు విద్యార్థులను అభినందించారు.

# పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో లబ్ధిదారులకు ఆరోగ్య సేవలను అందజేయడంలో ఆశావర్కర్ల పాత్ర చాలా కీలకమైంది




**ఆశా వర్కర్స్ యూనియన్ మొదటి వార్షికొత్సవం లో**

**పశ్చిమ ఎమ్మెల్యే నాయిని**

హనుమకొండ డిసెంబర్ 22, మేజర్ న్యూస్ (సూర్య)హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన ఐ ఎన్ టి యూ సి ఆశా వర్కర్స్ యూనియన్ మొదటి వార్షికొత్సవం జరిగినది. ఐ ఎన్ టి యు సి అనుబంధ సంఘం ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు మైముదా ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన కార్యక్రమాని కి వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ని ఆశా వర్కర్లు శాలువ కప్పి ఘనంగా సన్మానించి, మొదటి వార్షికోత్సవం సందర్భంగా కేక్ కట్ చేయడం జరిగినది. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో లబ్ధిదారులకు ఆరోగ్య సేవలను అందజేయడం లో ఆశావర్కర్ల పాత్ర చాలా కీలకమైందని అన్నారు.గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్య ఆరోగ్య సేవలందించేందు కు ఆశాలు మూల స్తంభాలుగా నిలుస్తున్నారన్నారు. వైద్య, ఆరోగ్య కార్యక్రమాలపై ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తూ ఉండాలన్నారు.మీకు ఏ సమస్యలు ఉన్నా మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, రాష్ట్ర ప్రభుత్వం ఆశ వర్కర్లను అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమం లో ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర ఆశావర్కర్ యూనియన్ గౌరవ అధ్యక్షులు కూర వెంకట్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.

**ప్రైవేట్ లాడ్జీలపై పోలీసుల ఆకస్మిక దాడులు**

**-నిభందనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు**

**-కురవి ఎస్ ఐ గండ్రాతి సతీష్**



కురవి డిసెంబర్ 22,మేజర్ న్యూస్ (సూర్య):కురవి మండల కేంద్రం లోని భద్రాఖాళీ సమేత శ్రీ వీరభద్ర స్వామి ఆలయానికి సమీపంలో గల పలు ప్రైవేట్ లాడ్జిలపై కురవి పోలీసులు ఆదివారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. కురవి ఎస్ ఐ గండ్రాతి సతీష్ లాడ్జిలలోని రిజిస్టర్స్, సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. ఈ సందర్బంగా ఎస్ ఐ సతీష్ మాట్లాడుతూ అద్దెకు గదులు తీసుకున్న వ్యక్తుల ఆధార్ వివరాలను విధిగా నమోదు చేయాలని అన్నారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తప్పవని లాడ్జీల నిర్వహకులను హెచ్చరించారు. మైనర్లకు గదులు అద్దెకి ఇవ్వకూడదని సూచించారు. కురవి ఆలయ పవిత్రతని కాపాడటం ప్రతి ఒక్కరి కర్తవ్యమని ఇక పై వరుస తనిఖీ లు ఉంటాయని తెలిపారు. ఈ తనిఖీలలో హెచ్ సి లు వెంకటయ్య , జూనీమియా , పిసి లు రమేష్, హరిబాబు , వీరాస్వామి, డబ్ల్యూ పి సి లు అనిత, శ్రీవాణి పాల్గొన్నారు.

# యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా

### దేవరుప్పుల వాగును తోడుస్తున్న ఇసుకసురులు

### అక్రమ ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లు సీజ్ చేసి వారిపై కేసు నమోదు

దేవరుప్పుల డిసెంబర్ 22 (మేజర్ న్యూస్ సూర్య):దేవరుప్పుల మండలంలో ఇసుక అక్రమ రవాణా రోజురోజుకు తార స్థాయికి చేరుతుంది. మండలంలో ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతుంది. గతంలో రాత్రి సమయంలో గుట్టు చప్పుడు కాకుండా తరలించిన ఇసుకాసురులు, ప్రస్తుతం నిర్భయంగా రవాణా చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. రెవెన్యూ అధికారుల పర్యవేక్షణ, పోలీసుల నిఘా కొరవడిందని పలు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ట్రాక్టర్ల ద్వారా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ఇసుకను ఎవరైనా అడ్డుకునే ప్రయత్నం చేస్తే వారిపై బల ప్రయోగానికి వెనుకాడటం లేదని తెలుస్తుంది. అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేయడం చట్ట విరుద్ధం అని తెలిసినా ఇసుకాసురులు మాత్రం ఇవేవీ తమకు పట్టవు అన్నట్టుగా నిబంధనలకు విరుద్ధంగా ఇసుక రవాణా చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. ఇదే తరుణంలో ఆదివారం రాత్రి కడవెండి వాగు నుండి పొట్టిగుట్ట తండాకు చెందిన మూడ వీరన్న, మూడ నరసింహా వీరు ఇద్దరు వారి యొక్క ట్రాక్టర్లతో అక్రమంగా ఇసుక రవాణా చేస్తుండగా స్థానిక ఎస్ఐ సృజన్



కుమార్ ఆ రెండు ట్రాక్టర్లను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి సీజ్ చేసి ఇద్దరిపై కేసు నమోదు చేస్తున్నట్లు తెలిపారు

**కొరవడిన అధికారుల పర్యవేక్షణ:**
మండల వ్యాప్తంగా అక్రమ ఇసుక రవాణాపై అధికారుల పర్యవేక్షణ లోపం కొట్టొచ్చినట్టు కనబడుతుంది. అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లే ఇసుకసురులు రెచ్చిపోయి అక్రమ ఇసుక రవాణా యధేచ్ఛగా కొనసాగిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ఇసుకసురులపై ఉక్కు పాదం మోపి వారిపై చట్టపరమైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# గాయత్రి బ్యాంకు సేవలు ప్రారంభం






మహబూబాబాద్ టౌన్, డిసెంబర్ 22, మేజర్ న్యూస్(సూర్య):మానుకోట జిల్లా కేంద్రంలోని స్థానిక మూడు కోట్ల సెంటర్ వద్ద నూతనంగా ఆదివారం రోజు ఉదయం గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ సొసైటీ సేవలు ప్రారంభమయ్యాయి ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం అర్చకుల వేదమంత్రాలు మధ్య ప్రారంభం కాగా మొదట విశిష్ట అతిధులచే నూతన కార్యాలయ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు అలాగే నూతన బ్యాంకులోని వివిధ శాఖలను జగిత్యాల రీజియన్ ఆఫీసర్ తిరుపతి వేములవాడ రీజియన్ హెడ్ సిహెచ్ వంశీ, హైదరాబాద్-2 రీజియన్ వి వనిత లు పాల్గొని బ్రాంచ్ లోని వివిధ శాఖలను ప్రారంభించగా విశిష్ట అతిథులుగా మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మదన్ గోపాల్ లోయ మరియు స్థానిక వార్డు కౌన్సిలర్ అజయ్ సారధి రెడ్డి తదితరులు పూజా కార్యక్రమాల్లో పాల్గొని బ్యాంకు మేనేజర్ కు మరియు సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేసి వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని కోరారు అలాగే బ్యాంకు మేనేజర్ శ్రవణ్ మాట్లాడుతూ ఎక్కడా లేని విధంగా గాయత్రి బ్యాంకు సేవలు అందరికీ అందుబాటులో ఉంటాయని సీనియర్ సిటిజన్స్ కు ఎక్కువ లాభాలు వచ్చేలా వడ్డీ రేట్లు ఫిక్సెడ్ డిపాజిట్ల పై ఆకర్షనియమైన వడ్డీ రేట్లు నూతనంగా మా బ్యాంకు లో అకౌంట్ తీసుకునే వారికి వెంటనే పాసుబుక్, ఏ టి ఎమ్, చెక్ బుక్ ఇస్తామని అన్నారు అలాగే ఈ బ్యాంకు సేవలు ఉదయం 10 గంటలకు ప్రారంభమై సాయంత్రం ఏడు గంటల వరకు వినియోగదారులకు అందుబాటులో ఉంటున్నట్లు అన్నారు ఈ కార్యక్రమంలో బ్యాంక్ సీనియర్ ఆఫీసర్స్ ఏ శ్రీనివాస్, జూనియర్ ఆఫీసర్స్ ఉమేష్ మరియు తదితర వ్యాపార వేత్తలు బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు

# నాగారం గ్రామంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



పరకాల రూరల్ డిసెంబర్ 22 మేజర్ న్యూస్: పరకాల మండలం నాగారం గ్రామం జెడ్ పి హెచ్ ఎస్ ప్రభుత్వ పాఠశాలలో2005-2006 సంవత్సరంలో పదవ తరగతి విద్య అభ్యసించిన విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమానికి వీరికి చదువు నేర్పిన గురువులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు గురువులను ఘనంగా సన్మానించారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సంబరాలు జరుపుకున్నారు .పెద్ద ఎత్తున పూర్వ విద్యార్థులు పాల్గొని ఎవరు ఏ స్థాయిలో ఎదిగారు అని చర్చనీయంగా చర్చించుకుంటూ బాధలు పంచుకున్నారు. పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంతో చిన్ననాటి స్నేహితులు కలవడంతో స్నేహితులు అందరూ హర్షం వ్యక్తం చేశారు.

### గురుకుల విద్యాలయాల్లో చేరండి విశ్వవిజేతులుగా నిలవండి

### ఐదో తరగతి ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

### - ప్రిన్సిపాల్ పి. శ్రీనివాసరావు



జనగామ డిసెంబర్ 22 (మేజర్ న్యూస్ సూర్య):తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ 2025 – 26 విద్యా సంవత్సరానికి 5వ తరగతిలో ప్రవేశాలకు ఉమ్మడి ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు జనగామ బాలుర గురుకుల విద్యాలయం ప్రిన్సిపాల్ పి. శ్రీనివాస్ రావు వెల్లడించారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ జనరల్ గురుకులాల్లో 5వ తరగతిలో ప్రవేశం కోసం దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు డిసెంబర్ 21వ తేదీ నుండి 2025, ఫిబ్రవరి 1వ తేదీ వరకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. 2024 - 25 వ విద్యా సంవత్సరంలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఉమ్మడి ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులుగా పేర్కొన్నారు. నాలుగో తరగతి చదువుతున్నట్లుగా ధ్రువీకరణ పత్రం తీసుకోవాల్సి ఉంటుందన్నారు. 2025 ఫిబ్రవరి 23న గురుకుల విద్యా సంస్థల్లో ఐదవ తరగతి ప్రవేశాలకు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు ప్రవేశ పరీక్ష ఉంటుందని వెల్లడించారు. విద్యార్థులు తమ దరఖాస్తులను http:/tgcet.cgg.gov.inవెబ్ సైట్ లో సమర్పించాలని సూచించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.

### ఉద్యోగాల పేరిట మోసం... నిందితుల అరెస్ట్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 22,మేజర్ న్యూస్ (సూర్య ): విద్యుత్ సంస్థల్లో ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి బాధితులను మభ్యపెట్టి వారి నుండి ఒక కోటి 76 లక్షలు వసూలు చేసి ఫేక్ అపాయింట్మెంట్ లెటర్స్ ఇచ్చిన ముఠా సభ్యులను పట్టుకున్నట్లు మహబూబాబాద్ రూరల్ సీఐ పి. సర్వయ్య తెలిపారు. ఇన్స్పెక్టర్ సర్వయ్య తెలిపిన కథనం ప్రకారం..గత రెండు సంవత్సరాల నుండి పోలీస్ వారికి దొరకకుండా తప్పించుకుని తిరుగుతున్న అటువంటి నిందితులు, తెలంగాణ ట్రాన్స్కో డిపార్ట్మెంట్లో ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి బాధితులను మబ్యపెట్టి వారినుండి నుండి ఒక కోటి 76 లక్షలు వసూలు చేసి, ఫేక్ అపాయింట్మెంట్ లెటర్స్ ఇచ్చిన నిందితులు ఇరుకులపాటి నాగేశ్వర రావు, సహోదర్ రెడ్డి లను చీటింగ్ కేసు లో అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరుపరచి నట్లు తెలిపారు.వీరు మహబూబబాద్ జిల్లాలోని ఐదు కేసుల్లో ముద్దాయిలుగా ఉన్నారు. ఇట్టి కేసు విచారణలో ఉందని ఇందులో ఉన్నటువంటి మిగిలిన నిందితులను త్వరలోనే అరెస్టు చేస్తామని సిఐ తెలిపారు. కేసులో ముద్దాయిలను చాకచక్యంగా పట్టుకున్న మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్యని, పట్టణ సీఐ దేవేందర్ ని, ఎస్సైలు దీపిక, విజయ్ గారిని మరియుకానిస్టేబుళ్లు సుదీర్, గణపతి ను మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్ రామ్నాథ్ కేకేన్ ప్రత్యేకంగా అభినందించినారు.


### కేంద్ర మంత్రి దిష్టిబొమ్మ దగ్ధం

### అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా పై క్రిమినల్ కేసు పెట్టాలి



ధర్మసాగర్ డిసెంబర్ 22 (మేజర్ న్యూస్) అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి అమిత్ షాపై క్రిమినల్ కేసు నమోదు చేయాలంటూ పెద్దల గ్రామంలో ఆయన దిష్టిబొమ్మను సిపిఐ నేతలు దగ్ధం చేశారు. ధర్మసాగర్ మండలం పెద్దపల్లి గ్రామంలో ని అంబేద్కర్ కూడలి వద్ద ఆదివారం మండల కార్యదర్శి రాజారపు రత్నం అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రత్యక్షంగా పరోక్షంగా అంబేద్కర్ మావాడు అంటూ ఢిల్లీలో రోడ్లెక్కుతున్న రాజకీయ పార్టీలన్నీ దళితులను ఓటు బ్యాంకులను చూసిన రోజులు అంతరించిపోవాలని వారి డిమాండ్ చేశారు. దళిత నిమ్మి జాతి వారికి సౌకర్యార్థం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన ప్రాథమిక హక్కులు కాల్ రాసిన కషాయ పార్టీ నేతలు అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైన కాదని వారి విమర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రాజారపు దేవయ్య, నాయకులు సాంబయ్య బిక్షపతి ,కుమార్ ,చింటూ, శీను, బాబు, అగస్టిన్, అన్వేష్ గట్టయ్య, ఇంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు

# గీసుగొండలో వైభవంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ





## స్వామి శరణం..అయ్యప్ప శరణం నామస్మరణలతో మారుమ్రోగిన గీసుగొండ

గీసుగొండ డిసెంబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య)మండల కేంద్రంలో ఆదివారం అయ్యప్ప మహపడిపూజ మహొూత్సవం ఘనంగా నిర్వహించారు.పడిపూజకు ముందుగా గ్రామంలోని వేణుగోపాల స్వామి ఆలయ ప్రాంగణంలో మధ్యాహ్నం (మహాభిక్ష) అన్నదాన కార్యక్రమం తాటికొండ నరేందర్ రేవతి ఆధ్వర్యంలో జరిగింది.రాత్రి వేళ గురుస్వామి బ్రహ్మశ్రీ జక్కన్న సాంబమూర్తి ఆధ్వర్యంలో మహాపడి పూజ మహొూత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ముందుగా అయ్యప్ప స్వామి,వినాయకుడు,మణి కంఠ స్వాముల విగ్రహాలను అందంగా అలంకరించారు.18మెట్లను పూలతో తీర్చిదిద్దారు.అయ్యప్పస్వాముల భక్తి గీతాలాపనతో గ్రామం మొత్తం ఆధ్యాత్మిక వాతావరణం కనబడింది.పలు గ్రామాల నుంచి అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో హాజరయ్యారు.స్వామియే శరణం అయ్యప్ప..శరణం శరణం అయ్యప్ప.. స్వామి అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో గీసుగొండ మార్మోగింది.ఈ కార్యక్రమంలో గురు స్వాములు తాటికొండ బ్రహ్మచారి, యాదగిరి లక్ష్మణ్ స్వామి,నరిశెట్టి శ్రీనివాస్,రాయగిరి రాజేందర్, కోల ప్రదీప్,పరకాల అధికార ప్రతినిధి చాడ కొమురా రెడ్డి,గ్రామప్రజలు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

